


నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

శనివారం 02 ఆగస్టు 2025 - పేజీలు 8


## 1000 బంగారు కుటుంబాలను దత్తత తీసుకున్న డాక్టర్ రాఘవ శర్మ



- అభినందించిన ఎమ్మెల్యే నసీర్
- ఈ కార్యక్రమం విజయవంతం కావాలని కోరిన రాఘవ శర్మ

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'మార్గదర్శి-బంగారు కుటుంబం, పి 4- జీరో పవర్టీ అనే కార్యక్రమంలో భాగంగా లలితా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ పీవీ. రాఘవశర్మ 1000 బంగారు కుటుంబాల బాధ్యత తీసుకుని మార్గదర్శకులు అయ్యారని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహ్మద్ నజీర్ శుక్రవారం తెలిపారు. డాక్టర్ రాఘవశర్మ ని ఎమ్మెల్యే అభినందించారు. ఇలాగే డాక్టర్ ని ఆదర్శంగా తీసుకుని మరికొంత మంది బంగారు కుటుంబాలను ఆదరించడానికి ముందుకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. డాక్టర్ రాఘవ శర్మ మాట్లాడుతూ మార్గదర్శి బంగారు పి4 జీరో పవర్టీ అనే కార్యక్రమం చేపట్టడం చంద్రబాబు నాయుడు

మిగతా 3లో

# మానససరోవరం శాశ్వత అభివృద్ధికి అడుగులు

- పీపీపీ పద్ధతితో పనులు చేపడతాం
- గత ఐదేళ్లలో సర్వనాశనం చేశారు
- కేంద్రసహాయ మంత్రి పెమ్మసానితో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే నసీర్





**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** మానససరోవరం పార్కును పీపీపీ పద్ధతిలో అభివృద్ధి చేసేందుకు అడుగులు వేస్తున్నాం. ఈ పార్కు అభివృద్ధికి ప్రభుత్వం చేపట్టడం ద్వారా సరైన పద్ధతిలో కొనసాగకపోవడమే కాకుండా ఆర్థిక భారం ఎక్కువగా ఉంది. పీపీపీ పద్ధతి ద్వారా శాశ్వత అభివృద్ధికి చర్యలు తీసుకోబోతున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు.

మిగతా 3లో

## సామాజిక సమగ్రతకు నిదర్శనంగా కమ్యూనిటీ హాల్స్




**మతం, ప్రాంతం, కులాలకు అతీతంగా హాల్స్ అభివృద్ధి**

**రాఘవేంద్ర ప్రసాద్ ఔదార్యంతో రూ. 4కోట్ల నిధులు విడుదల**

**కమ్యూనిటీ హాల్ శంకుస్థాపనలో డా. పెమ్మసాని**

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో: కమ్యూనిటీ హాల్స్ కేవలం భవనాలు కాదు, సామాజిక సమగ్రతకు, ప్రజల అభివృద్ధికి నిలువెత్తు నిదర్శనాలు. కమ్యూనిటీ హాల్స్ కు రూ. 4 కోట్లు డొనేషన్ ను సోదరగుంట రాఘవేంద్ర ప్రసాద్ ధర్మపత్ని కళ్యాణి దానంగా అందించారని గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయమంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. పొన్నూరు నియోజకవర్గంలోని మామిళ్ళపల్లి


మిగతా 3లో

## నేడు జాతీయ రహదారి ప్రాజెక్టులకు శంకుస్థాపన

### పాల్గొననున్న సీఎం, నితిన్ గడ్కరీ

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** మంగళగిరిలోని సీకే కన్వన్షన్ హాల్ లో ఈ నెల 2 వ తేదిన జరిగే రాష్ట్రంలోని జాతీయ రహదారి ప్రాజెక్టుల శంకుస్థాపన జాతికి అంకితం చేసే కార్యక్రమంలో శనివారం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కారీ తో కలసి పాల్గొంటారు. నేపథ్యంలో అక్కడి ఏర్పాట్లను శుక్రవారం జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ , సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ , నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ప్రాజెక్టు డైరెక్టర్ టి. పార్వతీశం తో కలసి పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యుల

మిగతా 3లో



## సంపద సృష్టించి పేద ప్రజలకు పంచటమే మాకు తెలుసు



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు గురువారం రాత్రి పట్టణంలోని 16వ వార్డులో నిర్వహించిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక నాయకులు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు కి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంపద సృష్టించడంతో పాటు దానిని పేదవారికి పంచడం తెలిసిన పార్టీ తెలుగుదేశం అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సామర్థ్యం, చిత్తశుద్ధి కలిగిన నాయకుడని కొనియాడారు. రాష్ట్ర ప్రజలు సరైన నిర్ణయం తీసుకుని చంద్రబాబు నాయుడు ని ఎన్నుకున్నారని, ఆయన నేతృత్వంలో సింగపూర్ పర్యటనలో 45 వేల కోట్ల పెట్టుబడులకు ఒప్పందం కుదిరినట్లు ఆయన తెలిపారు. ఈ పర్యటనలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కీలక పాత్ర పోషించారని రాబోయే ఐదేళ్లలో రాష్ట్ర అభివృద్ధికి ఈ పెట్టుబడులు దోహదపడతాయని ఆయన వివరించారు. అనంతరం డాక్టర్ చదలవాడ ఇంటింటికీ తిరిగి సుపరిపాలన గురించి కరపత్రాలు పంపిణీ చేసి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వితంతులకు తక్షణ పింఛన్లు



**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :** ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలంలోని గుండ్లపాడు గ్రామంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం శుక్రవారం స్థానిక కూటమి నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా పెన్షన్లు తీసుకుంటూ మరణించిన భర్తలు భార్యలకు వెంటనే ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం వితంతు మహిళలకు తక్షణమే పింఛన్ అందించే ప్రక్రియను ప్రారంభించింది. ఈ విధానంతో ఆర్థికంగా నష్టంలో ఉన్న కుటుంబాలకు తక్షణంలో మద్దతు లభించనుంది. కార్యక్రమం లో గుండ్లపాడు గ్రామానికి చెందిన టిడిపి యువ నాయకుడు తోట వీరాంజనేయులు, ప్రభుత్వ అధికారులుతో పాటు పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు. పింఛన్లు అందించిన సందర్భంగా లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమం పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కొత్త విధానం పట్ల ప్రజల్లో విశ్వాసం పెరిగిందని, సామాజిక భద్రతకు ఇది పెద్ద అడుగుగా నిలుస్తుందని స్థానిక నాయకులు తెలిపారు.

## మొదటి రోజు 91శాతం పెన్షన్‌లు పంపిణీ పూర్తి



**పెదనందిపాడు, మేజర్ న్యూస్ :**

పెన్షన్‌లు పంపిణీలో మొదటి రోజు 91శాతం పూర్తి చేసినట్లు ఎంపీడీఓ లక్ష్మీ దేవి తెలిపారు. శుక్రవారం ఉదయం పెదనందిపాడు మండలం లో అన్ని గ్రామాల్లో పెన్షన్ లు పంపిణీ సజావుగానే జరుగుతుందని ఆమె తెలిపారు. మండలంలో మొత్తం 6662 పెన్షన్ లకు గాను 6094 మందికి పెన్షన్ లు పంపిణీ చేశామని, మిగిలినవి కూడా త్వరగా పూర్తి చేస్తామని ఆమె తెలిపారు. వరగాని గ్రామంలో నూతన పెన్షన్‌లను ఎంపీడీఓ చేతులమీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి నాగయ్య, కూటమి నాయకులు చెన్నుపాటి సురేంద్ర, రామినేని శ్రీనివాస్, దిరిశాల శ్రీనివాసరావు, చీరాల పెదబాబు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళికాబద్ధంగా గుంటూరు అభివృద్ధి

- పిపిపి విధానంలో నిర్దేశిత కండిషన్స్ పార్కు అభివృద్ధికి చర్యలు
- కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్





**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :** గుంటూరు నగరాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తున్నామని, అందులో భాగంగా ఇప్పటివరకు రోడ్లు, డ్రైన్లు నిర్మాణం చేశామని, ప్రస్తుతం పార్క్‌లు, పచ్చదనం పెంపుకు చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. శుక్రవారం నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు, తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు మహ్మద్ నసీర్, అధికారులతో కలిసి స్థానిక ఎన్టీఆర్ మానససరోవరం పార్క్ ని పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రివర్యులు మాట్లాడుతూ గుంటూరు నగరాన్ని ఆదర్శ నగరంగా తీర్చిదిద్దుతున్నా మన్నారు. ఇప్పటికే నగరంలో సిసి రోడ్లు, డ్రైన్లు నిర్మాణం చేశామని, 2 ప్రాంతాల్లో ఆర్‌ఓబి పనులు ప్రారంభం అవుతున్నాయ న్నారు. ప్రస్తుతం నగరాన్ని ఆహ్లాదకరమైన వాతరవరణం అందేలా పచ్చని మొక్కలు, పార్క్‌లను అభివృద్ధి చేస్తున్నామన్నారు. అందులో భాగంగా గతంలో తెలుగు దేశం పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ఎంతో అభివృద్ధి చేసిన 53 ఎకరాల ఎన్టీఆర్ మానస సరోవరం పార్క్ తదుపరి ప్రభుత్వాలు పట్టించుకోక పోవడం వలన శిధిలావస్థకు చేరిందన్నారు. త్వరలో మానస సరోవరం పార్క్‌ను పిపిపి విధానంలో అంతర్జాతీయ ప్రమాణాలు, వసతులతో ప్రభుత్వాలు మారినా ఇబ్బందులు రాకుండా పటిష్ట ప్రణాళికలతో అభివృద్ధి చేయడానికి పూనుకున్నామన్నారు. ఇప్పటికే నల్లపాడులోని చెరువు, బొంగరాల బీడులోని కార్మికశాఖ స్తలాలను జిఎంసికి కేటాయిస్తే పార్క్‌లు, పచ్చదనం పెంపు చేస్తామని ప్రభుత్వానికి నివేదిక పంపామని, త్వరలో ఉత్తర్వులు వస్తాయన్నారు.

మేయర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ మానస సరోవరం పార్క్‌కి గతంలో విజయవాడ, ఇతర ప్రాంతాల నుండి కూడా ప్రజలు, సందర్శకులు వచ్చేవారని, పాలకుల నిర్లక్ష్యం కారణంగా ప్రస్తుతం పిచ్చి మొక్కలు పెరిగి ఉందన్నారు. త్వరలో కేంద్ర మంత్రివర్యుల ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి అతి త్వరలో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామన్నారు. కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరంలో ప్రధానమైన 9 ప్రాజెక్ట్‌లను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వానికి నివేదిక పంపామని, తుది అనుమతులు వచ్చిన అనంతరం దశల వారీగా అభివృద్ధి చేయాడానికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకున్నామన్నారు. ఇప్పటికే పివికే నాయుడు మార్కెట్ నిర్మాణం దృష్టి సారించామని, మానససరోవరం పార్క్‌కు అతి ప్రాధాన్యత ప్రాజెక్ట్‌గా అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు మాట్లాడుతూ గుంటూరు నగరానికి ఆహ్లాదకరమైన పార్క్ లేక పోవడం బాదాకరమని, మానస సరోవం పార్క్ అభివృద్ధి ద్వారా ఆ లోటు తీరుతుందని పేర్కొన్నారు. సువిశాల స్థలంలో గతంలో ఒక వెలుగు వెలిగిన పార్క్ ని తదుపరి ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయన్నారు. ప్రస్తుతం పార్క్‌ని అభివృద్ధి చేసి నిర్వహించడానికి సమస్యలు ఉండే అవకాశం ఉన్నందున పిపిపి విధానంలో నిర్దేశిత కండిషన్స్ పెట్టి ఇస్తే బాగుంటుంది అని అన్నారు. పర్యటనలో ఏపిఐడిసి చైర్మన్ డేగల ప్రభాకర్, డిప్యూటీ మేయర్ షేక్ సజిలా, డిప్యూటీ కమిషనర్ టి. వెంకట కృష్ణయ్య, సిటి ప్లానర్ రాంబాబు, ఈఈలు సుందర్రామిరెడ్డి, కోటేశ్వరరావు, ఇంచార్జి ఎంహెచ్‌ఓ రామారావు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## కళ్ళం అధ్యాపకునికి డాక్టరేట్




**గుంటూరు, మేజర్ న్యూస్ :** కళ్ళం హరనాధరెడ్డి ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ నందు రాజేష్, ప్రొఫెసర్, హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ విభాగంలో పనిచేస్తున్న అధ్యాపకునికి ద్రావిడ విశ్వవిద్యాలయం పి ఎచ్ డి రీసెర్చ్ డిగ్రీ ప్రధానం చేశారని కళాశాల డైరెక్టర్ డా. ఎం ఉమాశంకర రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రీసెర్చ్ డిగ్రీ ఏ క్రిటికల్ స్టడీ ఆఫ్ ఎగ్జిస్టెన్ షాలిజం ఇన్ ది పొయిట్రి ఆఫ్ ఏమిలి డికెన్సన్ అంశం పై వ్యాస గ్రంధాన్ని సమర్పించి నందులకు అవార్డు ను ప్రదానం చేశారని కళాశాల ప్రిన్సిపాల్ డా. బి ఎస్ బి రెడ్డి తెలిపారు. డిగ్రీ పూర్తి చేయడానికి డా. సుధీర్ కె, బి ఆర్ అంబేద్కర్ కళాశాల, తెనాలి సంచాలకులు గా వ్యవహరించారు. ఈ సందర్భంగా కళాశాల హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ విభాగాధిపతి డాక్టర్ శ్రీనివాసులు, కెరీర్ గైడెన్స్ విభాగాధిపతి డా. పి ఎల్ మాధవరావు పి ఎచ్ డి డిగ్రీ పొందిన డా. రాజేశ్ కెని అభినందించారు.

## మట్టి ఖర్చులకు ఆర్థిక సాయం

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి నిడమర్రుకు చెందిన కట్టె పోగు మాణిక్యం (85) శుక్రవారం మృతి చెందారు. ఆమె భౌతిక కాయాన్ని ఉయ్యూరు నరేంద్ర రెడ్డి సందర్శించి నివాళులర్పించారు. అనంతరం ఉయ్యూరు నాగిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ రూ. ఐదువేల ఆర్థిక సాయాన్ని మాణిక్యం కుటుంబ సభ్యులకు ట్రస్ట్ ప్రతినిధి ఉయ్యూరు నరేంద్రరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు ఛారిటబుల్ ట్రస్టు సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు కే రాజు, రవితేజ, కే శ్యామ్, కే కోటేశ్వరరావు, కే బుల్లెఅబ్బాయి, కే శేషగిరి, కే నీలాంబరం పాల్గొన్నారు.



## సత్తెనపల్లిలో కానిస్టేబుల్ గా ఎంపికైన ఫీల్డ్ అసిస్టెంట్ నాగరాజు



సత్తెనపల్లి మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసిన కానిస్టేబుల్ పరీక్షా ఫలితాలలో సత్తెనపల్లి మండలం, రెంటపాళ్ల గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ నేలటూరి నాగరాజు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నాగరాజుకు సత్తెనపల్లి మండల ఉపాధి హామీ పథకం ఫీల్డ్ స్టాఫ్, కార్యాలయ సిబ్బంది ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమని 75 తాళ్లూరు ఐసిడిఎస్ సిడిపిఓ ఎస్ వెంకటరమణ అన్నారు. శుక్రవారం పెద్దకూరపాడులోని ఎనిమిదో సెంటర్, 75 తాళ్లూరులోని మూడో సెంటర్లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాల యొక్క ప్రాముఖ్యత మరియు ఆవశ్యకత గురించి తెలిపారు. తల్లిపాలకు మద్దతునిచ్చే స్థిరమైన వ్యవస్థలను ఏర్పాటు చేసి తల్లిపాల సంస్కృతి ప్రోత్సాహానికి ప్రభుత్వం ప్రాధాన్యత కల్పిస్తుందన్నారు. తల్లిపాలు బిడ్డ హక్కు అన్నారు. మెడికల్ ఆఫీసర్ మౌనిక,వెలుగొండ రెడ్డి మాట్లాడుతూ తల్లిపాలు ఇవ్వడం వలన బిడ్డకే కాదు తల్లికి కూడా శారీరకంగా మానసికంగా ఆర్థికంగా రక్షణ లభిస్తుందన్నారు. తొలి టీకా ఆరోగ్య కవచం అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు ఇమాంబి,మాధవి, అంగన్వాడి టీచర్లు స్రవంతి,లక్ష్మీ నరసమ్మ, ఇతర టీచర్లు సిబ్బంది పాల్గొన్నారు.





# దళిత, బహుజన విద్యార్థుల బాధలు పాలకులకు కనిపించవా?

- వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు వినోద్
- మంచినీరు, మరుగుదొడ్లు కూడా లేని పరిస్థితి
- బొద్దింకల భోజనం పెడుతున్న దుస్థితి
- కనీస సౌకర్యాలు కల్పించలేని కూటమి



గుంటూరు , మేజర్ న్యూస్: సంక్షేమ హాస్టళ్లలో కనీస సౌకర్యాలు కూడా లేక నరకయాతన అనుభవిస్తున్న దళిత, బహుజన వర్గాలకు చెందిన విద్యార్థుల బాధలు కూటమి ప్రభుత్వానికి పట్టడం లేదని వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ వినోద్ ఆరోపించారు. ఫలితంగా విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహించలేక పోతున్నారని ఆయన విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ పిలుపు మేరకు గడచిన నాలుగు రోజులుగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ వసతిగృహాలు, గురుకుల విద్యాలయాలను స్టూడెంట్స్ యూనియన్ నేతలు సందర్శించారు. ఈ సందర్భంగా వారి దృష్టికి వచ్చిన హాస్టల్ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని శుక్రవారం జిల్లా రెవెన్యూ అధికారి ఖాజాకు అందజేశారు. ఈ సందర్భంగా వినోద్ మాట్లాడుతూ, మెస్ బిల్లులు, కాస్మోటిక్ చార్జీలు వెంటనే విడుదల చేయాలని.. తక్షణమే మౌలిక సదుపాయాలు కల్పించాలని.. శిథిలావస్థకు చేరిన హాస్టల్ మరమ్మతుల కోసం నిధులు కేటాయించాలని.. నాణ్యమైన ఆహారాన్ని అందించాలని.. క్షీణించిన పారిశుధ్యం మెరుగు పరచాలని.. ప్రతి నెలా స్థానిక ఆసుపత్రికి చెందిన వైద్య సిబ్బందితో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టళ్ల సమస్యల అధ్యయనానికై ఒక ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి తద్వారా తక్షణమే సమస్యలు పరిష్కారం జరిగేలా చూడాలని వినోద్ కోరారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ గుంటూరు నగర అధ్యక్షుడు రవీంద్ర నాయుడు, బాజీ, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అధ్యక్షుడు అజయ్, గుంటూరు తూర్పు నియోజకవర్గ అధ్యక్షుడు సాజిద్, పొన్నూరు నియోజకవర్గ అధ్యక్షుడు గోపి, జిల్లా నాయకులు భాను, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సమగ్రతకు నిదర్శనంగా కమ్యూనిటీ హాల్స్

మొదటిపేజీ తరువాయి

గ్రామంలో కమ్యూనిటీ హాల్ శంకుస్థాపన కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర తో కలిసి శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ... "ఈ ప్రాజెక్టుకు సూదనగుంట రాఘవేంద్ర ప్రసాద్ సతీమణి కళ్యాణి ఆర్థిక సహకారం అందించారు. గుంటూరు ప్రాంతానికి ఆ ఇరువురికి ఎలాంటి సంబంధం లేకపోయినా రూ. 4 కోట్లను కేవలం నన్ను నమ్మి అందించారని మంత్రి చెప్పారు. ఈ నిధులతోనే పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో ప్రతి ఒక్క కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కేటాయించామని చెప్పారు..

పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర అభ్యర్థన మేరకు మామిళ్లపల్లి గ్రామానికి ఈ కమ్యూనిటీ హాల్ మంజూరు చేసామని చెప్పారు. ఈ కమ్యూనిటీ హాల్ 2200 చదరపు అడుగుల అద్భుతమైన డిజైన్‌తో నిర్మిస్తామన్నారు. . ముఖ్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు ఉండే గ్రామాలకు ప్రాధాన్యత ఇచ్చామని వెల్లడించారు.. ఇది ఓ అభివృద్ధి వేదిక. పేదవాళ్లు కూడా ఫంక్షన్లు, సమావేశాలు, విద్యా కార్యక్రమాలు నిర్వహించగలిగేలా ఉంటుంది. మంచి కమ్యూనిటీ వాడకానికి ఇది ఉపయోగపడుతుంది. డిజైన్ నగర స్థాయిలో ఉంటుంది. ఒకే కాంట్రాక్టర్ ద్వారా అన్ని హాల్స్ నిర్మిస్తున్నాం ఐదు నుండి ఆరు నెలల్లో పూర్తి చేస్తాం, అని తెలిపారు. దయచేసి కులం కన్నా గుణం చూడండి. మంచివాళ్లను ఎన్నుకుంటే మంచి జరుగుతుంది. అభివృద్ధికి అడ్డం నిలబడే వారు ప్రాంతం పేరుతో, కులం పేరుతో చిచ్చు పెట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. అలాంటివారి వల్ల అభివృద్ధి ఆగిపోతుంది. ఇంతకుముందు నరేంద్ర గ్రామ అభివృద్ధికి హాస్పిటల్స్, సంఘ డైరీలు నిర్మించడం ద్వారా ఆదాయం, ఉద్యోగ అవకాశాలు కల్పించే ప్రయత్నం చేశారని పేర్కొన్నారు.ఇలాంటి నాయకులు మళ్లీ గెలవకపోతే నష్టపోయేది ప్రజలే. మేము కాదు. మేము ఓడిపోతే విశ్రాంతి తీసుకుంటాం. కానీ మీరు అవకాశాలను కోల్పోతారు,అని స్పష్టం చేశారు. వైశాల్యంలో, సంకల్పంలో, సంక్షేమంలో నాయకత్వం చూపుతున్న నారా చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వంపై డా. పెమ్మసాని నమ్మకాన్ని వ్యక్తం చేశారు. "తెలంగాణకు 2000 పెన్షన్ ఇస్తే, చంద్రబాబు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా కూడా రూ. 4000 ఇస్తున్నారు.

రూ. 10 వేల కోట్లను 'తల్లికి వందనం' పథకం ద్వారా ఒక్కరోజే అందించారు. నేడు మొదలయ్యే 'అన్నదాత సుఖీభవ'లో రూ. 2 వేల కోట్లు పంపిణీ అవుతాయి. ఈ మూడు పథకాలకే దాదాపు రూ. 55 వేల కోట్ల రూపాయలు ఖర్చు అవుతాయని చెప్పారు. పింఛన్లు, జీతాలు, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కూల్ బుక్స్, బ్యాగ్స్ అన్నీ సమయానుసారంగా అందుతున్నాయి,అని వివరించారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విదేశాలలో తిరిగి కంపెనీలు తెచ్చి ఉద్యోగావకాశాలు పెంచే దిశగా పని చేస్తున్నారు. ఇది మీరు ఈసారి భవిష్యత్తును చూసి ఓటు వేయాల్సిన సమయం," అని డా. పెమ్మసాని గారు ఉదహరించారు.

## దస్తావేజులు పోయినవి

లిదాచేపల్లి మండలం గామాలపాడు గ్రామంలో నివసిస్తున్న జంగా వీర రాఘవులు తండ్రి జంగా వెంకట కోటయ్య. మేము వ్యవసాయం పని చేసుకుంటూ జీవనం సాగిస్తూ ఉండేవాళ్లము. ఇటివల కాలంలో మేము ఒకరోజు జిరాక్స్ నిమిత్తము ఒరిజినల్ డాక్యుమెంట్ తీసుకొని గామాలపాడు గ్రామం నుండి దాచేపల్లి కి ఆటో ఎక్కి వెళుతుండగా దాచేపల్లిలో సెంటర్లో దిగి ఒరిజినల్ డాక్యుమెంట్ కవర్ చూసుకోగా మార్గమధ్యలో ఎక్కడో మిస్ అయింది. డాక్యుమెంట్ నెంబర్ 3202 / 2006, తేది 28 .12.2006. పొలం ఎకరాలు 2.42 సెంట్లు , సర్వేనెంబర్ 196/A3, 197/A/1A, 198/A, లో కలదు. 1, 16, 500 / - రూపాయల విలువ కలదు . కావున సదరు ఒరిజినల్ డాక్యుమెంటు ఎవరికైనా దొరికిన యెడల స్థానిక దాచేపల్లి పోలీస్ స్టేషన్లో కాని, జంగా వీర రాఘవులు తండ్రి వెంకట కోటయ్య లకు అప్పజెప్పవలసిందిగా మనవి చేసుకుంటున్నాము...

ఇట్లు
సంప్రదించవలసిన వివరాలు
జంగా వీరరాఘవులు గామాలపాడు (గ్రామం).
దాచేపల్లి (మండలం), పల్నాడు (జిల్లా)
సెల్ నెంబర్లు. 9346658008, 9440455012

# 1000 బంగారు కుటుంబాలను దత్తత తీసుకున్న డాక్టర్ రాఘవ శర్మ

మొదటిపేజీ తరువాయి

దూరదృష్టికి నిదర్శనం అని చెప్పారు, పబ్లిక్, ప్రైవేట్, పీపుల్-పార్ట్‌నర్‌షిప్ అనే ఈ పి 4 కార్యక్రమం వల్ల సమాజంలో మంచి జరుగుతుంది అని అన్నారు. స్కిల్ డవలెప్ మెంట్ లో భాగంగా అర్హులైన వ్యక్తులకు ప్రథమచికిత్స లో శిక్షణ, ఇవ్వాలన్నారు.యువ వాలెంటీర్ లకు సిపిఆర్ చేయటంలో శిక్షణ, సాంకేతిక ఉపాధి అవకాశాల గురించి అవగాహన కల్పించాలి. కెరీర్ గైడెన్స్ , టీచింగ్, న్యూట్రిషనల్ & హెల్త్ ఎడ్యుకేషన్, మదర్ అండ్ చైల్డ్ కేర్ వాక్సినేషన్, జబ్బుల బారిన పడకుండా ముందు జాగ్రతలు, తీసుకోవాలన్నారు.ఆహారం , మందుల ద్వారా బీపీ, షుగర్ వంటి వ్యాధుల నియంత్రణ, పెద్దవారికి, పిల్లలకు రెగ్యులర్ హెల్త్ చెకప్, కంటి పరీక్షలు,, యోగా, వ్యాయామం పట్ల అవగాహన, అత్యవసర సమయాలలో ఉచిత అంబ్యులెన్స్ సదుపాయం కల్పించాలి., 24గంటలూ టెలిఫోన్ వాట్సప్ ద్వారా సహాయ సహకారం కోసం అందుబాటులో ఉండాలి భాధ్యత తీసుకున్న బంగారు కుటుంబాలకు చేయూతనివ్వనున్నామని చెప్పారు. ఈ 'మార్గదర్శి బంగారు కుటుంబం, పి4-జీరో పవర్టీ' కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొంటున్న ఎమ్మెల్యే నజీర్ ని డాక్టర్ రాఘవ శర్మ అభినందించారు. ఇందులో పాల్గొనే అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు చెప్పారు. అలాగే ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నజీర్ తో పాటుగా పాల్గొన్న గుంటూరు నగర అడిషనల్ కమీషనర్ చల్లా ఓబులేష్ మాట్లాడుతూ డాక్టర్ రాఘవశర్మ ఇలాంటి సేవా కార్యక్రమాల్లో చాలా చురుకుగా పాల్గొంటారని చెప్పారు, గతంలో కూడా పలు సేవా , అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వామ్యం అయ్యారన్నారు. ఇప్పుడు కూడా 'మార్గదర్శి-బంగారు కుటుంబం, పి 4 - జీరో పవర్టీ' కార్యక్రమంలో పాల్గొనడం ఆదర్శనీయమన్నారు.

## గంజాయి, మత్తు పదార్థాలపై అవగాహనా సదస్సు



గుంటూరు, ఈస్ట్ క్రైం మేజర్ న్యూస్: గంజాయి, ఇతర మత్తు పదార్థాలపై కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని నారాయణ జూనియర్ కాలేజీ లో శుక్రవారం ఎస్పీ ఆదేశాల మేరకు సిఐ వీరయ్య చౌదరి అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ వీరయ్య చౌదరి మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసలైతే జీవితం నాశనం అవుతుందని, యువత తమ జీవితాలకు బంగారు బాట వేసుకోవాలే కాని, మత్తుకు అలవాటుపడి భవిష్యత్తు ను అంధకారం లోకి తీసుకు పోవద్దని హితవు పలికారు. సదస్సులో కాలేజీ ప్రిన్సిపాల్ జానీ, కళాశాల సిబ్బంది తో పాటు విద్యార్థినీ విద్యార్థులు, కొత్త పేట స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం



కాకుమాను: మేజర్ న్యూస్: తల్లి పాలు బిడ్డ కు శ్రేయస్కరం అని కాకుమాను సెక్టార్ సూపర్వైజర్ పి వెంకాయమ్మ అన్నారు. శు క్రవారం మండల పరిధిలో ని అప్పాపురం గ్రామం లో తల్లి పాలు వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న వెంకాయమ్మ మాట్లడుతూ ప్రతి బిడ్డ కు తల్లి పాలు పట్టించాలని, తల్లి పాల ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో ఎఎన్ మ్ రత్న, మరియు ఆశ, అంగన్వాడి కార్యకర్తలు మరియు తల్లులు పాల్గొన్నారు.

# నేడు జాతీయ రహదారి ప్రాజెక్టులకు శంకుస్థాపన

పాల్గొననున్న సీఎం, నితిన్ గడ్కరీ

మొదటిపేజీ తరువాయి

కార్యక్రమానికి సంబంధించి ట్రాఫిక్ క్రమబద్ధీకరణ , వాహనాల పార్కింగ్, భద్రత ఏర్పాట్లు , సభా వేదిక , సీటింగ్ ఏర్పాట్లపై అధికారులతో చర్చించి సూచనలు అందజేశారు. ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు ఆర్డిఓ కే.శ్రీనివాస రావు , డిఎస్పీలు మురళి కృష్ణ, ఎం.రాము , డిటీసీ కె.సీతారామి రెడ్డి , ఫైర్ ఆఫీసర్ వై. వెంకటేశ్వర్లు ,ఏపిసిపిడిసిఎల్ ( ఎలక్ట్రికల్ ) ఏ.ఈ జి.మల్లిఖార్జున , ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ ఎస్. రవీంద్ర రెడ్డి , యంటీయంసీ డిప్యూటీ కమిషనర్ బి. శ్రీకాంత్ , మంగళగిరి తహశీల్దార్ కె.దినేష్ , గుంటూరు పశ్చిమ మండల తహశీల్దార్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మానససరోవరం శాశ్వత అభివృద్ధికి అడుగులు

మొదటిపేజీ తరువాయి

పెదకాకాని రోడ్డులోని మానససరోవరం పార్కును కేంద్రసహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తో కలిసి ఎమ్మెల్యే నసీర్ పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ 2014లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు మానస సరోవరం పార్కును ఆహ్లాదకరంగా ఉండేదని తెలిపారు. అనంతరం అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఈ పార్కు అభివృద్ధిని గాలికొదిలేసిందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ పార్కును శాశ్వత అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. తద్వారా నగరంలో ప్రజలకు ఆహ్లాదకరంగా ఉంటుందని పేర్కొన్నారు.

# పేదల పక్షపాతి పమిడిపాటి కోటయ్య : కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ చందు



**తెనాలి, మేజర్ న్యూస్ :** పీడితుల ప్రజల హక్కుల సాధన, వారికి న్యాయం చేకూర్చేందుకు పోరాడిన ఉద్యమకారుడు పమిడిపాటి కోటయ్య చేసిన సేవలు నిరుపమానవయివని తెనాలి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి డాక్టర్ చందు సాంబశివుడు పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పమిడిపాటి కోటయ్య మాదిగ 53వ జయంతి సందర్భంగా రైల్వే స్టేషన్ వద్దనున్న శ్రీ శివలింగ భక్త బృందం సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తొలుత కోటయ్య మాదిగ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ చందు సాంబశివుడు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ పేదల సమస్యల పరిష్కారానికి కోటయ్య నిర్వహించిన ఉద్యమాలను గుర్తుచేసుకుని ఆయనను కొనియాడారు. పేద ప్రజలకోసం ఉద్యమించిన వారి జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం నిర్వహించుకోవడం అభినందనీయమని అన్నారు. శ్రీ శివలింగ భక్త బృందం సేవాసమితి ఆధ్వర్యంలో ఇలాంటి ఆధ్యాత్మిక సేవ కార్యక్రమాలు నిర్వహించడం సేవా సమితి బృందం అధ్యక్షుడు కుర్ర శ్రీను అభినందనీయులని పేర్కొన్నారు. ఇలాంటివి మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో తెనాలి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లవరపు ప్రసాద్, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు దూరు వీరయ్య, జనసేన తెనాలి మండల ఉపాధ్యక్షులు మల్లవరపు ఆనంద్, పూలే కాలనీ వాసులు శీలం ప్రసాద్, శీలం మునలయ్య, శీలం శ్రీను, ఇంకాజి. ప్రకాష్ రావు,ఆరిగ వెంకటేష్,తుల్లి మిల్లి అనిల్ పాల్గొన్నారు.

# నూతన పెన్షన్ పంపిణీ చేసిన టిడిపి నేత : వైస్ చైర్మన్ అబ్దుల్లా



**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరంలో నూతనంగా మంజూరైన పెన్షన్లను శుక్రవారం తెలుగుదేశం పార్టీ నాయకులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఈ పెన్షన్లు పంపిణీ చేశామని టిడిపి సీనియర్ నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ యడ్లపల్లి రామారావు తెలిపారు పిడుగురాళ్ల మార్కెట్ వైస్ చైర్మన్ షేక్ అబ్దుల్లా మాట్లాడుతూసూపర్ సిక్స్ హామీల్లో భాగంగా త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కూడా రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పిడుగురాళ్ల మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ కొల్లి కృష్ణమూర్తి, సర్పంచులు ఎల్ శివపార్వతి సాంబశివరావు, యామిని రామారావు, పి నర్సింహారావు, జి .రామారావుపి నరేంద్ర, ఎంపీటీసీ చిన్న సైదా, మండల తెలుగు యువత షేక్ అసాన్వలి, మండల ఎస్సీ సెల్ కె సివిరిబాబు, మండల బీసీ సెల్ అధ్యక్షుడు ఎన్ శ్రీనివాసరావు, బడుగుల శ్రీను,మాజీ సర్పంచ్ మాజీ ఎంపీటీసీ డాక్టర్ చల్లపల్లి నరసింహారావు ఎలిశెట్టి నాగేశ్వరరావు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అబ్దుల్లా టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు సయ్యద్ అబ్దుల్లా గురజాల నియోజకవర్గం ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు కావాటి కోటేశ్వరరావు పంచాయతీ కార్యదర్శి కోటేశ్వరరావు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# నకరికల్లులో ఉదయాన్నే పింఛన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించిన అధికారులు కూటమి నాయకులు



**నకరికల్లు మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు మరియు సత్తెనపల్లి నియోజక వర్గ ఎమ్మెల్యే మా నాయకులు శ్రీ కన్నా లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు శుక్రవారం న ఉదయం 6.30 నిమిషాల నుండి నకరికల్లు గ్రామంలో తెలుగుదేశం పార్టీ మరియు కూటమి నాయకులు ఆధ్వర్యంలో ఎన్టీర్ భరోసా వృద్ధాప్య ఫింక్షన్ ను సచివాలయ సిబ్బంది తో కలిసిఇంటి ఇంటికీ తిరిగి పంపిణీ చేసిన జిల్లా టీడీపీ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ అలీబాష కూటమి నాయకులతో కలిసి ఎన్టీఆర్ భరోసా ఫింక్షన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మరియు కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని, మన ఎమ్మెల్యే మన నాయకులు శ్రీ కన్నా లక్ష్మీనారాయణ మన నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తున్నారని నిరంతరం ప్రజలలో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తూన్నారని, కన్నాఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తారని ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు ఆవుల రాజు జనసేన మండల పార్టీ అధ్యక్షులు బతిని శ్రీనివాసరావు బిజెపి మండల పార్టీ అధ్యక్షులు షేక్ బాజి గ్రామ పార్టీ అధ్యక్షులు ఆకుల పెద్ద వెంకటేశ్వర్లు సీనియర్ నాయకులు డికొండ మహానంది బతిని గంగయ్య డికొండ రామదాసు రావెళ్ళ గోపి పానది రాంబాబు అనుమోలు శ్రీనివాసరావు మైలవరపు కాశి విశ్వనాథం మైలవరపు కోటేశ్వరరావు జవ్వాజి సుబ్బయ్య తిరువయపాటి ఆంజనేయులు గోపిశెట్టి శివయ్య చిరతన రామాంజనేయులు డీలర్ షేక్ ఖాసీం షేక్ జమీందారి సుబాన తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి వద్దనే 95% ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ : ఎంపీడీవో ఏ. శ్రీనివాసరావు





**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటి వద్దకే పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని మొదటి రోజు విజయవంతం చేసినట్లు ఎంపీడీవో ఏ. శ్రీనివాసరావు తెలిపారు. ఆగస్టు 1 శుక్రవారం రోజున మండల వ్యాప్తంగా 9145మంది లబ్ధిదారులకు ఇంటి వద్దనే పెన్షన్లను పంపిణీ చేసే కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు. మండల వ్యాప్తం గా నూతనంగా మంజూరైన 147 వితంతు పింఛనులతో కలిపి 9,145 మంది లబ్ధిదారుల పెన్షన్లకు 3.89కోట్ల నగదును ప్రభు త్వం విడుదల చేయగా 18 గ్రామ పంచాయతీల పరిధిలో వృద్ధాప్య పెన్షన్లు, వితంతు ,వికలాంగులు ,ఒంటరి మహిళ, అభయహస్తం ,డప్పు కళాకారులు, ఫిషర్మెన్ తదితరులతో కలిపి 9,14 5 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. చిలువూరులో ఎంపీపీ షేక్ జబీన్, సర్పంచి చిలువూరు మాణిక్యం ,ఎంపీడీవో ఏ. శ్రీనివాసరావు పంచాయతీ కార్యదర్శి శరత్‌తో పాటు కూటమి నాయకులు అందజేశారు. రేవేంద్రపాడు గ్రామంలో రైతు నాయకులు వాసిరెడ్డి శ్రీనివాసరావు ,ఎంపీడీవో ఏ .శ్రీనివాసరావులు పెన్షన్ పంపిణీ చేశారు. దుగ్గిరాల గ్రామంలో మాజీ ఎంపీపీ వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్ ,గూడూరు వెంకటరావు, పంచాయతీ సెక్రెటరీ కె. వివేకనందలు కలిసి పెన్షన్ పంపిణీ చేశారు. మండలం పరిధిలోని గ్రామాల్లో ఆయా గ్రామ సర్పంచులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు తో కలిసి లబ్ధిదారులు ఇండ్ల వద్దకే వెళ్లి పెన్షన్‌ను పంపిణీ చేయడంతో లబ్ధిదారులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# కనీస సౌకర్యాలు కల్పించలేక పోతున్న కూటమి సర్కార్

## – వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు వినోద్



**గుంటూరు మేజర్ న్యూస్ :** సంక్షేమ హాస్టళ్లలో కనీస సౌకర్యాలు లేక నరకయాతన అనుభవిస్తున్న దళిత, బహుజన వర్గాలకు చెందిన విద్యార్థుల బాధలు కూటమి ప్రభుత్వానికి పట్టడం లేదని వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ వినోద్ ఆరోపించారు. ఫలితంగా విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహించలేక పోతున్నారని ఆయన విమర్శించారు. మాజీ సీఎం వైయస్ జగన్ పిలుపు మేరకు గత నాలుగు రోజులుగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ వసతిగృహాలు, గురుకుల విద్యాలయాలను స్టూడెంట్స్ యూనియన్ నేతలు సందర్శించారు. ఈ సందర్భంగా వారి దృష్టికి వచ్చిన హాస్టల్ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని శుక్రవారం జిల్లా రెవెన్యూ అధికారి ఖాజాకు అందజేశారు. ఈ సందర్భంగా వినోద్ మాట్లాడుతూ, మెస్ బిల్లులు, కాస్మోటిక్ చార్జీలు వెంటనే విడుదల చేయాలని.. తక్షణమే మౌలిక సదుపాయాలు కల్పించాలని.. శిథిలావస్థకు చేరిన హాస్టల్ మరమ్మతుల కోసం నిధులు కేటాయించాలని.. నాణ్యమైన ఆహారాన్ని అందించాలని.. క్షీణించిన పారిశుధ్యం మెరుగు పరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ గుంటూరు నగర అధ్యక్షుడు రవీంద్ర నాయుడు, బాజీ, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అధ్యక్షుడు అజయ్, గుంటూరు తూర్పు నియోజకవర్గ అధ్యక్షుడు సాజిద్, పొన్నూరు నియోజకవర్గ అధ్యక్షుడు గోపి, జిల్లా నాయకులు భాను, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పేరూరుపాడులో నూతన కొత్త పింఛన్లు పంపిణి



**బొల్లాపల్లి మేజర్ న్యూస్ :** ఆర్తుల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని, చెబుతున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చీఫ్ విప్ వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సూచనల మేరకు కొత్తగా వచ్చిన స్పౌజ్ పింఛన్లు టిడిపి నాయకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు కాసర్ల గోవిందరాజులు మాట్లాడుతూ గత ప్రభుత్వం కంటే పింఛన్ల పంపిణీలో కుటుంబ ప్రభుత్వం ముందుందని ఒక రోజులోనే 99 శాతం పింఛన్ల పంపిణీ చేస్తూ ముందుంటుందని ఆయన సూచించారు. ప్రతి ఒక్క విషయంలో అన్ని సంక్షేమ ఫలాలను సక్రమంగా అందిస్తూ రాజకీయ కులబేధాలు లేకుండా అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వం ఉందని తెలిపిన ఆయన వినుకొండ నియోజకవర్గంలో జీవి ఆంజనేయులు సారథ్యంలో అభివృద్ధిలో నియోజకవర్గం దూసుకుపోతుందన్నారు. భర్త పింఛన్ తీసుకుంటూ మరణిస్తే ఆ పింఛన్ భార్యకు వర్తింపు అవుతుందని, బడుగులను ఆదుకునే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని, సంక్షేమంలో వినూత్న సంస్కరణలకు పెద్దపీట వేస్తున్న చంద్రన్న సర్కార్ ను ప్రతి ఒక్కరూ అభినందించడంతోపాటు ఆశీర్వదిస్తున్నారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కాట్ల వెంకటేశ్వర్లు కాసర గడ్డ హనుమంతరావు, ముత్తినేని హనుమంతరావు గ్రామ పార్టీ అధ్యక్షులు బొప్పుడి శ్రీనివాసరావు లబ్ధిదారులు టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం

## – ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే యరపతినేని





**పిగురాళ్ల మేజర్ న్యూస్ :** పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు పిడుగురాళ్ల పట్టణంలోని 2వ సచివాలయం (2వ వార్డు మరియు 3వ వార్డు)లోని మరియు 3వ సచివాలయం (4వ వార్డు మరియు 5వ వార్డు) లోని వితంతువు (స్పౌజు) పింఛన్(కొత్త) లబ్దిదారులకు మరియు వివిధ రకాల ఎన్టీఆర్ భరోసా పింఛన్ దారుల పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పాల్గొని, పట్టణంలోని 2వ సచివాలయం (2వ వార్డు మరియు 3వ వార్డు)లోని మరియు 3వ సచివాలయం (4వ వార్డు మరియు 5వ వార్డు)లోని వితంతువు(స్పౌజు) పింఛన్(కొత్త) లబ్దిదారులకు మరియు వివిధ రకాల ఎన్టీఆర్ భరోసా పింఛన్ దారులకు పింఛన్లను పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ కమిషనర్ ఇరువూరి శ్రీనివాసరావు పిడుగురాళ్ల పట్టణ మున్సిపల్ చైర్మన్ కొత్త చిన్న సుబ్బారావు , వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ తురకా వీరాస్వామి ,మున్సిపల్ సిబ్బంది, మరియు సచివాలయ సిబ్బంది, పింఛన్ లబ్దిదారులు, పిడుగురాళ్ల పట్టణంలోని వివిధ హోదాల్లో వున్న కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ హామీల అమల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించేందుకు వేగంగా ఏర్పాట్లు

**గుంటూరు ఈస్ట్, మేజర్ న్యూస్ :** ఏపీలో కూటమి సర్కార్ ఎన్నికల హామీ అయిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించేందుకు వేగంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ పథకానికి సంబంధించిన విధివిధానాలు అధికారికంగా విడుదల కాకపోయినా ఆర్టీసీ ఎండీ, ఛైర్మన్ తాజాగా వీటిపై సంకేతాలు ఇచ్చేశారు. రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఎక్కడెక్కడ అనుమతిస్తారు, ఏయే బస్సుల్లో అనుమతిస్తారన్న దానిపై క్లారిటీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఆర్టీసీ మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో దాదాపు 11 వేలకు పైగా బస్సులు ఉన్నాయి. వీటిలో 74 శాతం బస్సుల్ని మహిళల ఉచిత బస్సు పథకానికి వాడతామని ఇప్పటికే ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు ప్రకటించారు. అయితే ఇందులో పల్లెవెలుగు, సిటీ, ఆర్డినరీ, మెట్రో బస్సుల్లో ఉచిత ప్రయాణం అనుమతిస్తారు. కాబట్టి ఆయా బస్సుల్లో ఇప్పటికే పని చేస్తున్న సిబ్బందికి ఇలా ఉచిత ప్రయాణం అనుమతించేందుకు కొన్ని మార్గదర్శకాలు, శిక్షణ తప్పనిసరిగా మారింది. ఈ నేపథ్యంలో ఉచితంగా మహిళల్ని బస్సులో ఎక్కించుకుని ప్రయాణం సౌకర్యం కల్పించేందుకు అనుసరించాల్సిన విధానాన్ని సిబ్బందికి అవగాహన కల్పించాల్సి ఉంది. రాష్ట్రంలో తొలిసారి అమలవుతున్న ఈ పథకంపై సరైన శిక్షణ లేకపోతే రేపు చాలా సమస్యలు ఉంటాయని ఆర్టీసీ అంచనా వేస్తోంది. అందుకే ఇవాళ్టి నుంచి ఆయా బస్సుల్లో సిబ్బందికి ఎక్కడికక్కడ షెడ్యూల్ ఏర్పాటు చేసి శిక్షణ ఇస్తున్నారు. తమ స్థానిక డిపోల పరిధిలోనే ఈ శిక్షణ ఇవ్వనున్నారు. ఏపీలో ఉచిత బస్సు ప్రయాణంపై ఆర్టీసీ క్లారిటీ– ఈ బస్సుల్లో, ఈ ఐడీ కార్డులతో, ప్రయాణించాల్సిన పరిధి ఇదే..! ముఖ్యంగా రాష్ట్రవ్యాప్తంగా బస్సు అనుమతిస్తున్నందున ఎక్కడ ఎక్కే మహిళలకు అయినా జీరో టికెట్ కొట్టాల్సి ఉంటుంది. దీనికి కండక్టర్లకు తగిన శిక్షణ లేకపోతే ఇబ్బందులు తప్పవు. అలాగే ఇలా ఫ్రీ టికెట్లు ఒకేసారి ఎక్కువగా ఇవ్వాల్సి వస్తే సాఫ్ట్ వేర్ మొరాయించే ప్రమాదం ఉంది. కాబట్టి సాఫ్ట్ వేర్ లో మార్పులు చేయడంతో పాటు అక్కడ పనిచేసే సిబ్బందికి సైతం సమస్య పరిష్కారంపై శిక్షణ ఇవ్వాల్సి ఉంది. ఇవన్నీ సక్రమంగా లేకపోతే రేపు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభమయ్యాక ప్రభుత్వం విమర్శల పాలవ్వడం ఖాయం.

అందుకే ఆర్టీసీ ఇవాళ్టి నుంచే ఈ శిక్షణ ఇవ్వడం ప్రారంభిస్తోంది. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీల అమల్లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా వచ్చే నెల 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని అందుబాటులోకి తెస్తోంది. ఈ నేపథ్యంలో గుంటూరులోని ఆర్టీసీ బస్టాండ్ లో ఇవాళ అధికారులు, సిబ్బంది సన్నద్ధతపై ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ రావు, ఎండీ ద్వారకా తిరుమలరావు సమీక్ష నిర్వహించారు. అనంతరం మాట్లాడిన ఆర్టీసీ ఛైర్మన్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన ఏదైనా ఐడీ కార్డుతో మహిళలు ఈ బస్సుల్లో ప్రయాణాలు చేయొచ్చని ప్రకటించారు. అనంతరం మాట్లాడిన ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమల రావు.. ఆగస్టు 15 నుంచి అందుబాటులోకి తెస్తున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా వారు రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ప్రయాణాలు చేయొచ్చని ప్రకటించారు. మహిళలు ప్రస్తుతం నడుస్తున్న పల్లెవెలుగు, ఎక్స్ ప్రెస్ తో పాటు నగరాల్లో మెట్రో ఎక్స్ ప్రెస్, సిటీ, ఆర్డినరీ బస్సుల్లో కూడా ఉచితంగా ప్రయాణాలు చేయవచ్చని క్లారిటీ ఇచ్చారు.

# జల్లి హరికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం ఇస్సపాలెం గ్రామంలోని వైస్సార్సీపీ నాయకులు మాజీ మహంకాళి దేవస్థానం చైర్మన్ జల్లి శ్రీనివాసరావు కుమారుడు జల్లి హరి మరణించారు. విషయం తెలుసుకున్న పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నరసరావుపేట మాజీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి హరి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఆయన వెంట నరసరావుపేట జడ్పిటిసి పదముత్తం చిట్టిబాబు మూరె రవీంద్ర రెడ్డి ,జక్కిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి,కొల్లా హరినారాయణ మరియు గ్రామ వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సైకాలజీలో డాక్టరేట్ అందుకోబోతున్న మాంటిస్సోరి స్కూల్ డైరెక్టర్ బాషా

**– బాషాను సత్కరించిన పిడుగురాళ్ల ముస్లిం యూత్ వెల్ఫేర్ అసోసియేషన్**



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్:**
పట్టణంలోని మాంటిస్సోరి స్కూల్ డైరెక్టర్ బాషాకు డిల్లీలోనీ ఎంబీఆర్ యూనివర్సిటీ సైకాలజీ లో డాక్టరేట్ ప్రకటించడంతో పిడుగురాళ్ల ముస్లిం యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం భాషాను సత్కరించి అభినందలు తెలియచేశారు. ఈ నెల రెండవ తేదీన డిల్లీ లోని ఎంబిఆర్ యూనివర్సిటీ ద్వార డాక్టరేట్ రావడం పట్ల ముస్లిం యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ముజీబ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఆరిఫ్, మున్నా, గోల్డ్ సైదా, ఇర్షాద్ ,గోలి యూత్ జమాల్, ముస్తఫా ,జానీ భాష, రఫీ, అహ్మద్ బాజీ, అమీర్, బాషా, తాజుద్దీన్, గ్యాస్ సైదా, వరం, గోపి, తదితరులు పాల్గొన్నారు.

# సత్తెనపల్లి శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో వరలక్ష్మి వ్రతం



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :**
శ్రావణ శుక్రవారం సందర్భంగా శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల నందు వరలక్ష్మి వ్రతం నిర్వహించారు. ఈ వ్రతములో పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో పాఠశాల అధ్యక్షులు దేవరశెట్టి రవి కుమార్, కార్యదర్శి చలువాది చిన్న సత్యనారాయణ, రాష్ట్ర సంస్కృతీ బోధ ప్రముఖ్ అబ్బూరి సత్యనారాయణ, తొమ్మండ్రు సత్యనారాయణ పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. మన సంస్కృతీ, సంప్రదాయములు, ఆచార వ్యవహారములు, ఆధ్యాత్మిక భావనలను నేటితరానికి అందజేసేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని పాఠశాల ప్రధానాచార్యులు ధనలక్ష్మి తెలిపారు.

# స్టేట్ లెవల్ బాడ్మింటన్ విన్నర్ ఎస్ఆర్ఎం మోహిత్




**మంగళగిరి మేజర్ న్యూస్ :** తిరుపతిలో శుక్రవారంతో ముగిసిన రాష్ట్రస్థాయి సీనియర్ బాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీల్లో ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ విద్యార్థి కె. మోహిత్ విన్నర్‌గా నిలిచారు. వర్సిటీలో బీబీఏ మొదటి సంవత్సరం చదువుతున్న మోహిత్ ఇప్పటికే నాలుగైదు సార్లు రాష్ట్రస్థాయి బాడ్మింటన్ పోటీలకు హాజరయ్యారు. తిరుపతిలో జరిగిన యోనిక్స్ సన్రైజ్ స్టేట్ లెవల్ ఛాంపియన్ షిప్ పోటీల్లోనూ మెన్ సింగిల్స్ విన్నర్ గా నిలిచాడు. చిత్తూరు జిల్లా బాడ్మింటన్ అసోసియేషన్ అధ్వర్యంలో జరిగిన ఈ పోటీలకు రాష్ట్రం నలుమూలల నుంచి అధిక సంఖ్యలో క్రీడాకారులు హాజరయ్యారు. గురువారం సాయంత్రం జరిగిన మెన్స్ ఫైనల్ పోరులో అనిష్ డానీపై మోహిత్ ఘన విజయం సాధించి విన్నర్స్ కప్ ను చేజిక్కించుకున్నాడు. రాష్ట్రస్థాయి బాడ్మింటన్ విన్నర్గా నిలిచిన మోహిత్ను యూనివర్సిటీ యాజమాన్యం అభినందించింది.

# గార్డ్స్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు

**చిలకలూరిపేట, మేజర్‌న్యూస్ :**
జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ గార్డ్స్ ఆధ్వర్యంలో పట్టణంలోని తూర్పు మాలపల్లిలో వున్న అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం జరిగింది. గార్డ్స్ అధ్యక్షురాలు దాసరి ధనలక్ష్మి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ సూపర్వైజర్లు విజయకుమారి, హనుమాయమ్మ పాల్గొని తల్లిపాల విశిష్టత గురించి వివరించారు. ఇందులో భాగంగా జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డా. దార్ల బుజ్జిబాబు తల్లిపాల పై అవగాహన కల్పించారు. అలాగే తల్లిపాల విశిష్టతను వివరించే రెండు పేజీల కరపత్రాన్ని పసిబిడ్డల తల్లులకు పంపిణీ చేసారు. ఐసీడీఎస్ ముద్రించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ , ఏ.యన్.యం. శివకుమారి, అంగన్వాడి కార్యకర్తలు, వెంగమ్మ, చంద్రకళ, భాను, నాజియ, షర్మిల, జయ బూన్, గార్డ్స్ కార్యదర్శి పొనుగుబాటి బుల్లిబాబు, సభ్యులు వడ్లనా చంద్రం, కుల్లి రాజా, జెర్రిపోతుల బుల్లిబాబు, నలమాల దానయ్య, షేక్ బాజీ తదితరులున్నారు.




# ఉపాధ్యాయులపై పీ - 4 కార్యక్రమాన్ని రుద్దరాదు

**– నేడు నరసరావుపేటలో జరిగే ధర్నాను విజయవంతం చేయాలి**



**చిలకలూరిపేట, మేజర్‌న్యూస్ :** ఉపాధ్యాయులపై పీ – 4 కార్యక్రమాన్ని బలవంతంగా రుద్దరాదని ఎస్టీయూ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కె కోటేశ్వరరావు, డైరీ కమిటీ కన్వీనర్ పోటు శ్రీనివాసరావు చెప్పారు. ఫ్యాప్టో భాగస్వామ్య ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రమైన నరసరావుపేట గాంధీ పార్కు వద్ద శనివారం నిర్వహించనున్న ధర్నా కు సంబంధించి సన్నాహక సమావేశం పట్టణంలోని ఎస్టీయూ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా అప్‌గ్రేడ్ అయిన స్థానాలను కోరుకున్న ఉపాధ్యాయులకు తక్షణమే జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పంచాయతీరాజ్ యాజమాన్యంలో పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాలు తక్షణమే చేపట్టాలన్నారు. జిల్లా కలెక్టర్ పూల్ ద్వారా వెంటనే పోస్టింగులు ఇవ్వాలని కోరారు. 12వ వేతన సవరణ సంఘాన్ని వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. 30శాతం మద్యంతర భృతి ప్రకటించటంతో పాటు, రిటైర్ అయిన వారికి గ్రాట్యుటీ, కమ్యూటేషన్, లీవ్ ఎన్ క్యాష్ మెంట్ ఇతర బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు 3 పెండింగ్ డీఏ లను ప్రకటించి, డీఏ బకాయిలను, 11వ పీఆర్సీ బకాయిలను, సరెండర్ లీవ్ బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. ఇంకా పదవీకాలం పూర్తి కాని స్కూల్ గేమ్స్ సెక్రటరీ లను ఎస్‌జీఎఫ్ తొలగించడం సరైనది కాదన్నారు. చిలకలూరిపేట మండల అధ్యక్షులు బొంత రవి చిలకలూరిపేట మండల ప్రధాన కార్యదర్శి షేక్ మస్తాన్ వలి, సీనియర్ నాయకులు చావల మల్లేశ్వరరావు జిల్లా మహిళా కన్వీనర్ ఎం శారద తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఐ ఆర్.ఎం. విజయ్ కుమార్‌కు ఘన సత్కారం



**గుంటూరు ఈస్ట్ క్రైం:** రిటైర్మెంట్ లో భాగంగా ఇటీవల పదవీ విరమణ పొందిన ఆర్. ఎం. విజయకుమార్ ను తూర్పు డివిజన్ పోలీస్ అధికారులు సిబ్బంది ఈస్ట్ డిఎస్పి అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సత్కరంచారు. ఈ సందర్భంగా అజీజ్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎంతో నిబద్ధతతో పనిచేసి నేర పరిశోధనలో తన దైన శైలిలో వ్యవహారిస్తూ ఎన్నో కేసులకు పరిష్కారం చూపేరన్నారు. పోలీస్ వ్యవస్థలో విజయకుమార్ సేవలు మరువలేనివని ఈస్ట్ డిఎస్పి అబ్దుల్ అజీజ్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది ని విజయకుమార్‌ను సాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరంచారు. కార్యక్రమంలో నందు ముఖ్య అతిథిగా ఈస్ట్ సబ్ డివిజన్ డిఎస్పి ఎస్. కె అబ్దుల్ అజీజ్‌తో పాటు లాలాపేట ఇన్స్పెక్టర్ ఏవి శివప్రసాద్, కొత్తపేట ఇన్స్పెక్టర్ ఎం వీరయ్య, ఓల్డ్ గుంటూరు ఇన్స్పెక్టర్ వెంకట ప్రసాద్, రిటైర్డ్ సబ్ ఇన్స్పెక్టర్స్ రవీంద్ర రాజు, దలవాయి సుబ్రహ్మణ్యం ఇతర పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు. తనను సత్కరించిన పోలీసు అధికారులకు, సిబ్బందికి విజయకుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

## అనధికార నిర్మాణాలను ఉపేక్షించబోం

– నగర కమిషనర్ పులి శ్రీనివాసులు




**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో అనధికార నిర్మాణాను ఉపేక్షించబోమని, పట్టాభిపురంలో నిర్దేశిత భవన నిర్మాణ ప్లాన్ లేకుండా, నిబంధనలు పాటించకుండా జరుగుతున్న నిర్మాణాన్ని కూల్చి వేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. శుక్రవారం పట్టాభిపురం, స్తంభాల గరువు, మిర్చి యార్డ్ రోడ్, విఐపి రోడ్లలో పర్యటించి, ఆయా ప్రాంతాల్లో అనధికార కట్టాడాలు, రోడ్, డ్రైన్ ఆక్రమణలపై తీసుకోవాల్సిన చర్యలపై పట్టణ ప్రణాళికాధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో జిఎంసి నుండి నిర్దేశిత భవన నిర్మాణ ప్లాన్ తీసుకోకుండా లేదా ప్లాన్ కి భిన్నంగా నిర్మాణాలు చేస్తే పట్టణ ప్రణాళిక అధికారులు సదరు నిర్మాణదారులకు నోటీసులు ఇచ్చి, చట్ట ప్రకారం కూల్చి వేయాలన్నారు. రాష్ట్రప్రభుత్వం భవన నిర్మాణ ప్లాన్ మంజూరుకు అనేక నిబంధనలను సరళతరం చేసినప్పటికీ ప్లాన్ తీసుకోవడంలో నిర్లక్ష్యంగా ఉండే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. సచివాలయం పరిధిలో అనధికార, అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే పర్యవేక్షణ చేయాల్సిన సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు, అధికారులు ఏమి చేస్తున్నారు అని ఆగ్రహం వ్యక్తం చేసి, విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోడ్లు, డ్రైన్ల ఆక్రమణల తొలగింపుపై ఇప్పటికే పలు దఫాలు తెలియచేసి నప్పటికీ కొందరు మారడం లేదని, అటువంటి ఆక్రమణలను తక్షణం తొలగించాలని ఆదేశించారు. ఆక్రమణల తొలగింపు వాహనాలు రాత్రి సమయాల్లో కూడా వార్డ్ ల వారీగా మెయిన్ రోడ్లపై పర్యటించి, ఆక్రమణలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పర్యటనలో ఏసిపి రెహ్మాన్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మండలంలో రేషన్ దుకాణాలను పరిశీలించిన ఎమ్మార్వో



**నకరికల్లు మేజర్ న్యూస్ :** పల్నాడుజిల్లా జాయింట్ కలెక్టర్ వారి ఆదేశాల మేరకు మండలంలోని రేషన్ దుకాణాలలో తనిఖీలు నిర్వహిస్తున్న నకరికల్లు తహాశీల్దారు కె. పుల్లారవు, డిప్యూటీ తహాశీల్దారు టి. కొండారెడ్డి లు మరియు సిబ్బంది పాల్గొన్నారు

## వెల్దుర్తిలో తక్షణ పెన్షన్లు..!

– పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం..!
– పెన్షన్ల పంపిణీలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి




**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :**

పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఉద్ఘాటించారు. శుక్రవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో నూతనంగా ప్రభుత్వం మంజూరు చేసిన స్పౌజ్ పింఛన్ లను లబ్ధిదారులకు ఆయన చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేయటమే ధ్యేయంగా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పని చేస్తుందని, సూపర్ సిక్స్ పథకాలన్నీ ఎక్కడ ఆగకుండా అమలౌవుతున్నాయని ఆయన వెల్లడించారు. దార్శనికులు, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఇప్పటికే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్, అందరికీ తాగునీరు వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజలకు సుపరిపాలన అందిస్తుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలుగురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కన్నా





**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు ముప్పాళ్ల మండలం, రామకృష్ణాపురం గ్రామం నందు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల శుక్రవారం స్థానిక శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ ఇంటింటికి వెళ్లి వృద్ధులకు, దివ్యాంగులకు, అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. పేదల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ద్వారా లక్షలాది మంది నిరుపేదలకు ఆర్థిక భరోసా లభిస్తుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పట్టణంలోని పలు వార్డులలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, శాసన సభ్యులు కన్నా లక్ష్మీనారాయణ సూచనలతో పట్టణంలోని 4వ వార్డ్ అధ్యక్షులు జానకిరామయ్య అధ్యక్షతన జరిగిన పింఛన్ పంపిణి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మద్దిరాల గంగాధర్ పాల్గొని పంపిణి చేసారు. గంగాధర్ మాట్లాడుతూ.. ఎన్టీఆర్ భరోసా పింఛన్లను 4000, 6000, 15,000లకు పెంచి పేదలకు ఆర్థిక భరోసాను కూటమి ప్రభుత్వం కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ జానీ భాష, షేక్ బాబు, విప్పర్ల పాండురంగారావు, షేక్ సబిఉల్లా,ఎం లత, షేక్ ముంతాజ్, కే. లక్ష్మి, ఎం. శ్రీనివాసరావు, సచివాలయం సిబ్బంది రాజేష్ పాల్గొన్నారు. కాగా పట్టణంలోని 14 వ వార్డులో నూతనంగా మంజూరైన వితంతు పెన్షన్ లను మాజీ మున్సిపల్ చైర్మన్ ఎల్లినేడి రామస్వామి, జిల్లా టిడిపి కార్యదర్శి సర్వేపల్లి సీతయ్య, వార్డ్ ప్రెసిడెంట్ రమేష్, పంపిణీ చేశారు. అదేవిధంగా 13 వ వార్డ్ నందు మున్సిపల్ కమిషనర్ నంబూరు ఆనంద్ కుమార్ తో కలసి గన్నమనేని శ్రీనివాసరావు, మామిడి రవికిశోర్, యెలినేడి వెంకటేశ్వరావు, వై. రామారావు, జి. మాదగోపాల్, ఎస్. వెంకటేశ్వరరావు, ఎం. శ్రీనివాసరావు, డి. రామారావు, అంచా గిరిధర్, దేసు సాయి, నాగేశ్వరరావు, శివప్రసాదరావు, చందు నరసింహారావు, సచివాలయం సిబ్బంది చిలుక సందీప్, రవిచంద్ర, సాంబశివరావు, నరసింహ పాల్గొని పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సచివాలయం పరిధిలో కొత్తగా 6 గురికి (స్పౌజ్) పింఛన్ మంజూరు చేయటం జరిగిందని కమిషనర్ తెలియచేసారు.

# నేడు అన్నదాత సుఖీభవ

### – నేరుగా లబ్ధిదారుల ఖాతాలో నిధులు జమ

**పల్నాడు జిల్లా ప్రతినిధి, నేటి దినపత్రిక సూర్య :**
రాష్ట్రప్రభుత్వం రైతుల ఆర్థిక సంక్షేమం కోసం అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ పథకం కింద ఈ నెల 2వ తేదీన పల్నాడు జిల్లా రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ. 7,000 (రాష్ట్ర ప్రభుత్వం రూ. 5,000 ం కేంద్ర ప్రభుత్వం రూ. 2,000) జమ చేయనుంది. ఈ పథకం ద్వారా జిల్లాలోని సుమారు 2.5 లక్షల రైతు కుటుంబాలు లబ్ధి పొందనున్నాయి. పల్నాడు జిల్లాలో ఏడు శాసనసభ నియోజకవర్గాలు ఉన్నాయి: చిలకలూరిపేట, నరసరావుపేట, సత్తెనపల్లి, పెదకూరపాడు, గురజాల, వినుకొండ, మాచెర్ల. ఈ జిల్లాలో అన్నదాత సుఖీభవ పథకం కింద అర్హులైన రైతుల సంఖ్యను నియోజకవర్గాల వారీగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు, రైతు సేవా కేంద్రాల ద్వారా గుర్తించారు.

**అర్హులైన రైతుల సంఖ్య,జమకానున్న నిధులు (రూ. కోట్లలో) :**
1. చిలకలూరిపేట 40,000 రూ. 28.00
2. నరసరావుపేట 45,000 రూ 31.50
3. సత్తెనపల్లి 38,000 రూ. 26.60
4. పెదకూరపాడు 35,000 రూ. 24.50
5. గురజాల 30,000 రూ. 21.00
6. వినుకొండ 32,000 రూ. 22.40
7. మాచెర్ల 30,000 రూ. 21.00

మొత్తం 2,50,000 రూ. 175.00

అన్నదాత సుఖీభవ పథకం కింద రెండో విడతగా ఈ నెల 2వ తేదీన రూ. 7,000 రైతుల ఖాతాల్లో జమ కానుంది. పల్నాడు జిల్లాలో మొత్తం 2.5 లక్షల రైతులకు ఈ నిధులు డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ ( డిబిటి ) ద్వారా అందజేయబడతాయి. ఈ నిధులు రైతులకు ఖరీఫ్ సీజన్‌లో పంటల సాగు, విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ యంత్రాల కొనుగోలుకు ఆర్థిక ఊతమిచ్చే అవకాశం ఉంది.

ఈ పథకానికి అర్హత పొందాలంటే రైతులు తప్పనిసరిగా పీఎం కిసాన్ యోజనలో నమోదై ఉండాలి, ఈ కేవైసీ పూర్తి చేయాలి, మరియు ఆధార్‌తో బ్యాంకు ఖాతా లింక్ అయి ఉండాలి. జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు వెబ్‌ల్యాండ్ రికార్డుల ద్వారా రైతుల వివరాలను ధ్రువీకరిస్తారు. పల్నాడు జిల్లాలో 28 మండలాలు, 3 రెవెన్యూ డివిజన్లు ఉన్నాయి, మరియు ప్రతి నియోజకవర్గంలో రైతు సేవా కేంద్రాలు ఈ ప్రక్రియను వేగవంతం చేస్తున్నాయి. ఈ కేవైసీ లేదా ఆధార్-బ్యాంకు లింక్ సమస్యలు ఉన్న రైతులు సమీప రైతు సేవా కేంద్రంలో సంప్రదించి, తమ వివరాలను సరిచేయవచ్చు.

**రైతులకు ప్రయోజనాలు :**
పల్నాడు జిల్లాలో వ్యవసాయం, ఉద్యానవన పంటలు, పట్టు పరిశ్రమకు సంబంధించిన రైతులు ఈ పథకం ద్వారా గణనీయమైన ఆర్థిక సాయం పొందనున్నారు. చిన్న, సన్నకారు రైతులు, కౌలు రైతులు ఈ నిధులతో పెట్టుబడి భారాన్ని తగ్గించుకోవచ్చు. నరసరావుపేట, చిలకలూరిపేట వంటి నియోజకవర్గాల్లో అధిక సంఖ్యలో రైతులు ఉన్నందున ఈ ప్రాంతాల్లో ఆర్థిక కార్యకలాపాలు ఊపందుకునే అవకాశం ఉంది. కొంతమంది రైతులు ఈ కేవైసీ , ఆధార్-బ్యాంకు లింక్‌లో సాంకేతిక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్ పి. అరుణ్‌బాబు నేతృత్వంలో అధికారులు చర్యలు చేపడుతున్నారు. రైతు సేవా కేంద్రాల్లో అదనపు సిబ్బందిని నియమించి, అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని రైతు సంఘాలు కోరుతున్నాయి. అనర్హులను గుర్తించి, జాబితా నుంచి తొలగించే ప్రక్రియను కూడా వేగవంతం చేయాలని సూచనలు వస్తున్నాయి. పల్నాడు జిల్లాలో అన్నదాత సుఖీభవ పథకం కింద 2.5 లక్షల రైతు కుటుంబాలకు ఈ నెలలో రూ. 175 కోట్ల నిధులు జమ కానున్నాయి. ఈ పథకం జిల్లా రైతులకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు, వ్యవసాయ రంగంలో ఉత్పాదకతను పెంచేందుకు దోహదపడుతుంది.

## ప్రజా శాంతికి భంగం కలిగిస్తే సాహించేది లేదు

– ఈస్ట్ డి.ఎస్.పి అబ్దుల్ అజీజ్
– రోడ్లపై ప్రజలకు ఇబ్బంది కలుగచేస్తున్న యువకుల అరెస్ట్




**గుంటూరు ఈస్ట్ క్రైం, మేజర్ న్యూస్ :** పుట్టినరోజుల సందర్భంగా రోడ్లపై కేక్ కట్టింగులు చేస్తూ, ప్రజా శాంతి, భద్రతలకు భంగం కలిగించే విధంగా ప్రవర్తిస్తే సాహించేది లేదని ఈస్ట్ డిఎస్పి అబ్దుల్ అజీజ్ హెచ్చరించారు. ఈ సందర్భంగా జూలై 30వ తేదీ రాత్రిపుట్టినరోజు సందర్భంగా కొంతమంది యువకులు బాణా సంచా కాలుస్తూ, కేకలు వేస్తూ, ప్రజా శాంతికి భంగం కలిగించే విధంగా వ్యవహారిస్తుండడంతో ఎస్పీ ఆదేశాల మేరకు పాత గుంటూరు పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి ప్రజా శాంతికి భంగం కలిగిస్తున్న యువకులను అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసినట్టు పాత గుంటూరు పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు.

## జి.వి.ఆర్‌లో 20 మంది విద్యార్థులకు ఉద్యోగాలు

**గుంటూరు, మేజర్ న్యూస్:**

గుంటూరు నగర శివారు బుడంపాడు జి. వి. ఆర్. ఎస్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ విద్యార్థులు ప్రాంగణ ఎంపికల్లో సత్తా చాటారు. కళాశాలలో శుక్రవారం ఏబీసీ పాండా సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహించబడింది. ఈ ప్లేస్మెంట్ డ్రైవ్ లో 20 మంది విద్యార్థులు జాబ్ ఆఫరింగ్ లెటర్ పొందారు. ప్లేస్మెంట్ ఆఫర్ లెటర్ ను ఏ బి సి పండా సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో దేవి శ్రీ సుప్రియ, కళాశాల చైర్మన్ డాక్టర్ సింధూర, వైస్ చైర్మన్ డాక్టర్ చైతన్య గారు డైరెక్టర్ కరీమున్నీసా ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ భాస్కర్ నాయుడు, డీన్ డాక్టర్ వరప్రసాద్, టి. పి. ఓ డాక్టర్ రామ్ కిషోర్, అసోసియేట్ పాపారావు, విద్యార్థులు పాల్గొన్నారు ఈ సందర్భంగా డైరెక్టర్ డాక్టర్ కరీమున్నీసా మాట్లాడుతూ... ప్లేస్మెంట్ డ్రైవ్లు విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలను పొందే మంచి అవకాశం కల్పిస్తాయి. ఇవి విద్యాసంస్థల ద్వారానే కంపెనీలు క్యాంపస్‌లోకి రావడం వల్ల విద్యార్థులకు నేరుగా ఉద్యోగాలను పొందే అవకాశాలు కలుగుతాయి. విద్యార్థులకు తమ నైపుణ్యాలను ప్రదర్శించే మంచి వేదిక అని వ్యాఖ్యానించారు.



# ఘనంగా సువార్త దినోత్సవం



**గుంటూరు, రూరల్ మేజర్ న్యూస్ :** ఆంధ్ర క్రిస్టియన్ కాలేజీలో చారువాక యువజన సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ జాన్ ఫ్రెడ్రిక్ అయ్యర్ సువార్త దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్ర క్రిస్టియన్ కాలేజీ ప్రిన్సిపాల్ కొమ్మలపాటి మోజస్ జాన్ ఫ్రెడ్రిక్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అమెరికా నుండి 31-7-1842 తేదీన ఇండియాకు వచ్చి 183 సంవత్సరాల అయింది అని ఈరోజు ఏ ఈ ఎల్ సి సువార్త దినోత్సవంగా ప్రకటించడం జరిగిందని మోజస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీమ్ సేవా సేవాదళ్ వ్యవస్థాపక అధ్యక్షుడు నల్లపు నీలాంబరం, చారువాక యువజన సంఘం అధ్యక్షుడు చిన్నం డేవిడ్ విలియమ్స్, బత్తుల విల్సన్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## కోలాటం నేర్చుకుంటున్న బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు

**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల గ్రామంలోని బాలికోన్నత పాఠశాల విద్యార్థునులు చదువుతోపాటు ఆటల్లో భాగంగా కోలాటంలో శిక్షణ పొందు పొందుతున్నారు. బాలికోన్నత పాఠశాల విద్యార్థు నులు పాఠశాల హెచ్ఎంఎస్ శోభా దేవి ఆధ్వర్యంలో పి ఈ టి ఉపాధ్యాయుని నేతృత్వంలో బాలికలు చదువుతో పాటు కోలాటంలో కూడా శిక్షణ తీసుకుంటున్నారు.. ఆటలు, పాటలు ,నృత్యం, కోలాటం స్కౌట్ తదితర వాటర్లో తర్ఫీదు పొందుతున్నారు . నేటి బాలలకు చదువుతో పాటు క్రమశిక్షణ కూడా ఎంతో అవసరం అవుతున్నందున ఇటువంటి క్రీడలులో తర్ఫీదు పొంది ఉంటే విద్యార్థునులలో మానసిక ధైర్యం పెంపొందున్న దిశగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్ సోమాదేవి పర్యవేక్షణలో బాలికలు కోలాటంలో శిక్షణ పొందటం అభినందనీయం.



## దుగ్గిరాల మండలంలో అన్నదాత సుఖీభవ పథకం కింద 15,101 మంది రైతులకు లబ్ది

**- ఎంఏఓ ఆర్ విజయబాబు**



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండలంలోని 18 గ్రామాల పరిధిలో అన్నదాత సుఖీభవ పథకం కింద 15,101 మంది రైతులకు లబ్ధి. చేకూరనున్నట్లు మండల వ్యవసాయ అధికారి ఆర్ విజయబాబు తెలిపారు. కౌలు రైతు గుర్తింపు దారులకు త్వరలో బడ్జెట్ కేటాయింపు జరుగుతుందని తద్వారా కౌలు రైతులకు కూడా అన్నదాత సుఖీభవ పథకం కింద లబ్ధి చేకూరానున్నట్లు విజయబాబు తెలిపారు . అన్నదాత సుఖీభవ పథకం నిధులను నేడే రాష్ట్ర ముఖ్యమంత్రి విడుదల చేసే దృశ్యాలను గ్రామ ఆర్ఎస్కే కేంద్రాల్లో వీక్షించేందుకు రైతులు లబ్ధిదారులు, కౌలు రైతులు, నాయకులు హాజరు కావాలని కోరారు.

## నేడు ముటుకూరులో అన్నదాత సుఖీభవ..!

**- రైతుల ఖాతాలో రూ. 26.18 కోట్ల నగదు జమ**
**- ఎమ్మెల్యే జూలకంటి చేతులమీదిగా చెక్కు అందజేత ..!**

**దుర్గి, మేజర్ న్యూస్ :**



సూపర్ సిక్స్ హామీలో ఒకటైన అన్నదాత సుఖీభవ పథకం అమలు కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం శనివారం రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయనున్నది. ఈ నేపథ్యంలో మాచర్ల నియోజకవర్గ స్థాయిలో దుర్గి మండలం, ముటుకూరు గ్రామంలో అన్నదాత సుఖీభవ పథకం అమలు కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ అధికారులు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి హాజరుకానున్నారు. నియోజకవర్గం వ్యాప్తంగా అన్నదాత సుఖీభవ పథకం అర్హులైన దాదాపు 38 వేల 835 మంది రైతులకు సుమారుగా రూ. 27. 18 కోట్లను వారి బ్యాంకు ఖాతాలలో జమ చేయనున్నది కూటమి ప్రభుత్వం. కావున రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చి.., కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం శుక్రవారం ఓ ప్రకటనలో కోరింది.

## వనదుర్గ గా పుట్టలమ్మ తల్లి



**గుంటూరు, మేజర్ న్యూస్ :**

గుంటూరు శివారు నల్లపాడు సమీపంలోని చల్లవారి పాలెం శ్రీ పుట్టాలమ్మ తల్లి ఆలయంలో శ్రావణమాసం ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. మొదటి శుక్రవారం అమ్మవారు వన దుర్గగా భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు అలంకారాన్ని ఏర్పాటు చేశారు. అధిక సంఖ్యలో మహిళా భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## వాహనదారులు నిబంధనలు పాటించాల్సిందే : డీఎస్పీ జనార్ధనరావు



**తెనాలి, మేజర్ న్యూస్ :** నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే ఉపేక్షించేది లేదని డీఎస్పీ బి జనార్ధనరావు పేర్కొన్నారు. తెనాలిలో గురువారం రాత్రి ఏడు గంటల ప్రాంతాల్లో తెనాలిలో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన నాకా బందీ కార్యక్రమంలో ఎలాంటి లైసెన్సు లేకుండా చట్ట విరుద్ధంగా ఉన్న 100 ku పైగా ద్విక్రవాహనాలు, 8 ఆటోలు పట్టుకున్నారు. ఈ నేపథ్యంలో ఆ వాహనాల యజమానులకు శుక్రవారం కౌన్సిలింగ్, అవగాహనను డీఎస్పీ బి జనార్ధన రావు నిర్వహించారు. వాహనాలకు సరైన ధ్రువ పత్రాలు లేని వాటిని కోర్టుకు పెడతామని ఈ సందర్భంగా డిఎస్పి తెలిపారు. నెంబరు ప్లేట్లు లేకుండా తిరిగే వాహనాలు, ముగ్గురితో రైడింగ్ చేసే బైక్ లు, మద్యం తాగి నడిపే వాహన చోదకులు, సెల్ఫ్ డ్రైవింగ్ చేసేవారిని పట్టుకోవడం జరిగిందని చెప్పారు. వీరిలో సక్రమమైనటువంటి లైసెన్సులు కలిగి ఉన్న వాటికి ఫైన్ వేసి తొలి తప్పుగా వదిలేయడం జరుగుతుందని చెప్పారు. ఎలాంటి ఆధారాలు లేని బైకులు కోర్టులో పెడతామని డిఎస్పి జనార్ధన రావు తెలియజేశారు. ఇటువంటి కార్యక్రమాల్ని తరచూ నిర్వహిస్తామని వాహన చోదకులను హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐ రమేష్ బాబు, ఎస్సైలు పాల్గొన్నారు.

## ఇంటివద్దకే పింఛన్ పంపిణీ 91.32 శాతం పూర్తి

**తెనాలి, మేజర్ న్యూస్ :**




రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటివద్దకే పింఛన్ పంపిణీ కార్యక్రమం శుక్రవారం ప్రారంభించినట్లు మున్సిపల్ కమీషనర్ లక్ష్మీపతి రావు తెలిపారు. ఇందులో భాగంగా తెనాలి పట్టణంలో 91.32 శాతం పూర్తిచేసినట్లు ఆయన చెప్పారు. పట్టణంలోని తొమ్మిది, 15 వ వార్డులో జరిగిన పింఛన్ పంపిణీకి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటివద్దకే పింఛన్ కార్యక్రమం ప్రభుత్వ ఉద్దేశాల మేరకు లక్ష్యం పూర్తిచేసేందుకు కృషిచేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో పురపాలక సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 134 కొత్త పెన్షన్లు పంపిణీ

**పెదకూరపాడు మేజర్ న్యూస్ :**

మండలంలో నూతనంగా 134 స్పౌస్ పెన్షన్లను పంపిణీ చేసినట్లు ఎండిఓ సోమయాజులు తెలిపారు. శుక్రవారం మండలంలోని అన్ని గ్రామాలలో అధికారులు ప్రజా ప్రతినిధులు నాయకులు ఇంటింటికి తిరిగి పెన్షన్లు పంపిణీ చేపట్టారు. ఆయా కార్యక్రమాల్లో ఎండిఓ సోమయాజులు, ఈవోపీఆర్డి శరత్, మండల టిడిపి అధ్యక్షులు వై బ్రహ్మయ్య, పెదకూరపాడు సర్పంచ్ రాజు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



# గుంటూరులో అభివృద్ధిని పరుగులు పెట్టించాలి

**- అన్ని శాఖలు సమన్వయంతోనే అభివృద్ధి పనులు - 9 నుండి శంకర్ విలాస్ బ్రిడ్జి కూల్చివేత పనులు - నందివెలుగు రోడ్‌లోని ఆర్ఓబిని 8 నెలల్లో పూర్తి**
**జిల్లా, మున్సిపల్ అధికారుల సమీక్షలో కేంద్రమంత్రి పెమ్మసాని**

**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :** గుంటూరు నగర సమగ్రాభివృద్ధికి చేపట్టిన అభివృద్ధి పనులు నిర్దేశిత కాల పరిమితితో, అన్ని శాఖల సమన్వయంతో వేగంగా జరగాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఎస్.నాగ లక్ష్మీ, నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు, తూర్పు, పశ్చిమ, ప్రత్తిపాడు నియోజకవర్గ శాసన సభ్యులు మహ్మద్ నసీర్, గల్లా మాధవి, బూర్ల రామాంజనేయులు, డిప్యూటీ మేయర్ షేక్ సజిలా, అధికారులతో కలిసి నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో నగరంలో జరుగుతున్న, చేపట్టనున్న అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రివర్యులు మాట్లాడుతూ శంకర్ విలాస్ ఆర్ఓబి నిర్మాణ పనుల్లో భాగంగా ప్రస్తుతం 2 పిల్లర్స్ కాంక్రీట్ పూర్తీ అయ్యాయని, ఈ నెల 9 నుండి బ్రిడ్జి పై రాకపోకలు పూర్తిగా నిలిపేసి, కూల్చివేత పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఇప్పటికే 135 స్ట్రక్చర్లు ఉండగా వాటిలో 74 మంది అంగీకారం తెలిపారని, వారికి నష్ట పరిహారం ఇచ్చి, నిర్మాణాలు తొలగించామన్నారు. కొందరు కోర్ట్‌కి వెళ్లారని, అందరినీ ఒప్పించడానికి కృషి చేస్తున్నామన్నారు. అదే విధంగా నందివెలుగు రోడ్ లోని ఆర్ఓబి పనులు 10 రోజుల క్రితమే ప్రారంభమైనాయని, 8 నెలల గడువులో పూర్తీ చేసేలా కాంట్రాక్టర్ లక్ష్యాన్ని నిర్దేశించుకున్నారని తెలిపారు. మణి హోటల్ సెంటర్ లో కల్వర్ట్ నిర్మాణం చేయాల్సి ఉన్నందున ఆర్ అండ్ బి అధికారులు రెండు రోజుల్లో అంచనాలు సిద్దం చేసి, కల్వర్ట్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఇన్నర్ రింగ్ రోడ్ ఫేజ్ 3 పనులకు ఈ నెల 7న టెండర్లు ఓపెన్ అవుతాయని, అనంతరం పనులు వేగంగా జరిగేలా ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. శారదాకాలనీ రోడ్, బ్రాడీపేట, నెహ్రూ నగర్ రోడ్ ల విస్తరణకు, ఎల్సీ నం. 3 గేటు దగ్గర ఆర్ఓబి పనులు ప్రారంభిస్తే ట్రాఫిక్ సమస్యలు రాకుండా ఆటో నగర్, అగతవరప్పాడులను కనెక్ట్ చేసేలా రోడ్ల ఏర్పాటు చేస్తున్నాము. నార్ల ఆడిటోరియం అభివృద్ధికి పిపిపి విధానంలో ఇచ్చేందుకు ప్రభుత్వానికి వారు అడిగిన నివేదికను పంపుతామన్నారు. పివికే నాయుడు మార్కెట్ గతంలో చేసిన డిజైన్లు ఎవ్వరికీ నచ్చలేదు కనుక రివైజ్డ్ డిజైన్లను మేయర్, కమిషనర్, ఎమ్మెల్యేలు సంయుక్తంగా నిర్ణయించాలన్నారు. నల్లపాడు చెరువు, బొంగరాలబీడు కార్మిక శాఖ స్థలాలను జిఎంసికి కేటాయిస్తూ ప్రాథమిక ఆమోదం ప్రభుత్వం నుండి అందాయి, అవి త్వరలో పూర్తీ స్థాయి అనుమతులు వచ్చాక కార్యాచరణ చేపడతాము. అసంపూర్తిగా ఉన్న గోరంట్ల వాటర్ ట్యాంక్ నిర్మాణ కాంట్రాక్టర్‌ని తొలగించి,



నూతన కాంట్రాక్టర్ కి పనులు కేటాయించడానికి చర్యలు తీసుకుంటున్నామని, అలాగే నగరంలో మరమత్తుకు గురైన రిజర్వాయర్ల పనులకు టెండర్లు పిలవడం జరిగింది. శిథిలావస్థకు చేరిన బిఆర్ స్టేడియం రిజర్వాయర్ స్థానంలో రూ. 2 కోట్లతో నూతన రిజర్వాయర్ నిర్మాణంకు త్వరలో పనులు ప్రారభం కానున్నాయన్నారు. నగరంలో పారిశుధ్య పనుల్లో మెరుగుదల వచ్చిందని, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు తెలిపారని, అందుకు మేయర్, కమిషనర్, అధికారులు ప్రణాళికాబద్దంగా కార్మికుల రేషనలైజేషన్, అదనపు కార్మికులు, ప్రతి వార్డ్ కి ఒక ఇన్స్పెక్టర్, ట్రాక్టర్ ని కేటాయించడం, కార్పొరేటర్లను భాగస్వాములను చేయడం వల్లనే సాధ్యమయిందన్నారు. రాష్ట్ర, జాతీయ సర్వేల్లో జిఎంసి ఉత్తమ స్థానాల్లో నిలుస్తుందని, ఈ స్పూర్తితో మరింత ముందుకు తీసుకెళ్తామన్నారు. డ్రైన్ల శుభ్రం, పైప్ లైన్ల లీకుల అరికట్టుటకు అధికారులు, కార్పోరేటర్లతో సమన్వయం చేసుకోవాలని సూచించామన్నారు. రోడ్లు, డ్రైన్ల ఏర్పాటు మెరుగ్గా చేస్తున్నామని, త్వరలో పార్క్‌లు, పచ్చదనం పెంపు, నగర సుందరీకరణపై దృష్టి సారించాలన్నారు. స్పష్టమైన ప్రణాళిక, సమన్వయంతో నగర అభివృద్దే ధ్యేయంగా సమిష్టి కృషి చేస్తామని తెలిపారు. అనంతరం ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీ మైనార్టీ కమిటి చైర్మన్ గా నియమితులైన గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు మహ్మద్ నసీర్ కి కేంద్ర మంత్రి, ఎమ్మెల్యేలు అభినందించారు. శారదా కాలనీ రోడ్ విస్తరణలో ప్రభావిత 22 మంది భవన యజమానులకు రూ. 50. 22 లక్షల నష్ట పరిహార చెక్ లను అందించారు. సమావేశంలో ఎంఎల్సీ చంద్రగిరి ఏసురత్నం, అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, విభాగాధిపతులు, పబ్లిక్ హెల్త్, సిఆర్డీఏ, రైల్వే, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

## పదవిని బాధ్యతగా భావిస్తా..

- ముస్లిం మైనారిటీలకు ఉజ్వల భవిష్యత్తు
- గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మసీద్
- అసెంబ్లీ మైనారిటీ కమిటీ చైర్మన్‌గా ఎంపికైన సందర్భంగా ప్రత్యేక సన్మానం
- హాజరైన కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని, ఇతర ఎమ్మెల్యేలు



**గుంటూరు, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీలో సమర్థత, ప్రజల పట్ల అంకితభావం కలిగిన నాయకుడిగా ఎమ్మెల్యే నసీర్ గుర్తింపు పొందారని, అందుకే పదవులు వెతుక్కుంటూ వస్తున్నాయని పలువురు నాయకులు పేర్కొన్నారు. ఎమ్మెల్యే నసీర్ అసెంబ్లీ మైనారిటీ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా శనివారం స్థానిక మునిసిపాలిటీ కార్యాలయంలో ప్రత్యేక సన్మానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యేలు గళ్లా మాధవి, బూర్ల రామాంజనేయులు, నగర మేయర్ కోవెలమూడి నాని, ఇతర నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముస్లిం మైనారిటీలకు మంచి భవిష్యత్తును అందించే దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. పదవిని బాధ్యతగా భావిస్తానని అన్నారు. తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో మైనారిటీల కోసం నిరంతరం కష్టపడతానని పేర్కొన్నారు.

## కెఎల్ యూలో మహిళల హక్కులపై అవగాహన సదస్సు



**మంగళగిరి, మేజర్ న్యూస్:** భారతదేశంలో మహిళల హక్కులను బలోపేతం చేయడం దేశ పురోగతి సాధించవచ్చునని కెఎల్ యూ న్యాయ కళాశాల అధ్యాపకురాలు డాక్టర్ మెగా ఊజా అన్నారు. మహిళా సాదికారతకు ఎదురవుతున్న సవాళ్లను అధిగమించి ముందుకు సాగే మార్గాన్ని అన్వేషించడానికి అందరూ ముందుకు రావాలని ఆమె కోరారు. కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలోని రోజ్ హాలులో శుక్రవారం నిర్వహించిన ఈ అవగాహనా సదస్సుకు ఆమె ముఖ్య వక్తగా హాజరై ప్రసంగించారు. భారతదేశంలో మహిళల హక్కులు విధాన సంస్కరణలు, అట్టడుగు స్థాయి క్రియాశీలత, న్యాయపరమైన జోక్యం వంటి పలు అంశాల గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ ప్రో వైస్ చాన్సలర్ డాక్టర్ కె.రాజశేఖరరావు, డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ కెఆర్.ఎస్.ప్రసాద్, ఉమెన్ డెవలేఫ్ మెంట్ సెల్ కన్వీనర్, అసోసియేట్ డీన్ డాక్టర్ కె.రూత్ రమ్య, పూర్వ విద్యార్థుల విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కె.సోని, కెఎల్ న్యాయకళాశాల విభాగాధిపతి డాక్టర్ పి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలన్నదే ప్రభుత్వ ధ్యేయం

## ఎమ్మెల్యే గళ్లా మాధవి



**గుంటూరు, మేజర్ న్యూస్** ఆంధ్రప్రదేశ్ లో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలన్నదే ఎన్డీయే కూటమి ప్రభుత్వ లక్ష్యమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. శుక్రవారం 52వ డివిజన్ చంద్రయ్య నగర్ లో సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి పాల్గొని, లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పెన్షన్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి పంపిణీ చేసి, వారితో ముచ్చటించి, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పెన్షన్ల పెంపుతో తమకు జీవితానికి భరోసా ఇచ్చినట్లు ఉన్నదని వృద్ధులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా స్పౌజ్ పెన్షన్లను మంజూరు చేయడం జరిగింది. గత వైసిపి ప్రభుత్వ హయాంలో భర్త చనిపోయిన 4 సంవత్సరాలు అయినా కూడా భార్యకు పెన్షన్ ఇవ్వలేని పరిస్థితి మనం చూశాము. ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే వీటి మీద దృష్టి పెట్టి, భర్త చనిపోయిన భార్యకు, అదే నెల నుండి భార్యకు పెన్షన్ అందేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంది. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ఈ కొత్త వితంతు పెన్షన్ 343 మంది లబ్ధిదారులు ఉన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోనే 9 కోట్ల రూపాయల డబ్బుతో ఈరోజు పెన్షన్ పంపిణీలు చేసాము. ఈ పెన్షన్లు, లేదంటే సంక్షేమ పథకాలు కేవలం అర్హులైన వాళ్ళకే అందాలి, సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో తాను ఇంటింటికి వెళ్ళినప్పుడు 4అంతస్తుల బిల్డింగ్ ఉన్న వారికి పెన్షన్ అందుతుంది అని ఫిర్యాదు చేశారు. దీని వలన నిజమైన లబ్ధిదారులు సంక్షేమ పథకాలకు అర్హత సాధించలేక పోతున్నారన్నారు. ఎన్డీయే కూటమి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముందుకు తీసుకెళ్తున్నదని అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా ముందుకెళ్తున్నదని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు సింహాద్రి కనకాచారి, కార్పొరేటర్ శ్రీ వల్లి, రావెళ్ల వెంకటయ్య, మునగా గణపతి, నూకలమ్మ, కిట్టు, గోపి,మట్టు లక్ష్మయ్య,రామినేని రవి,మైనం లక్ష్మీ నారాయణ, మువ్వా వేణు, గుఱ్ఱం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# చేనేతలకు 200 యూనిట్ల విద్యుత్తు అమలుకు శ్రీకారం

## హర్షం వ్యక్తం చేస్తున్న చేనేత కార్మికులు



**మంగళగిరి, మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని చేనేత కార్మికులకు ఉచితంగా 200 యూనిట్లు నేటి నుంచి అందజేస్తున్నట్లు శుక్రవారం మధ్యాహ్నం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించడం పట్ల నేతన్నలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నగరంలోని చేనేత వాడల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. మంగళగిరిలో చేనేత కార్మికులు మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకున్నారు.రత్నాల చెరువు, రాజీవ్ గృహకల్ప, టిట్కో కాలనీ, ఆంజనేయ కాలనీ తదితర ప్రాంతాల్లో చేనేత కార్మికులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. రాజీవ్ గృహకల్ప లోని చేనేత కార్మికుల మగ్గాల సముదాయాల వద్ద చేనేత తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించి చేనేత కార్మికులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటూ చేనేతలకు మేలు చేయాలని, మంత్రి లోకేష్ ఆకాంక్షను నెరవేరుస్తూ రాష్ట్రంలోని చేనేత కార్మికులందరికీ ఉచితంగా 200 యూనిట్లు పంపిణీకి శ్రీకారం చుట్టడం సంతోషించదగ్గ విషయమన్నారు. బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయ రావు మాట్లాడుతూ... చేనేత కార్మికులకు దాదాపు 92 వేల కుటుంబాలకు పైగా 200 యూనిట్ల చొప్పున, పవర్లూమ్ మగ్గాలకు 500 యూనిట్లు ఉచితంగా కరెంటును అందజేయటం చరిత్రలో నిలిచిపోతుందన్నారు.సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారని, విద్యుత్ చార్జీల భారంతో చేనేత కుటుంబాలు విలవిలలాడుతున్న సందర్భంలో ఈ నిర్ణయం చేనేత కుటుంబాల్లో ఆనందాన్ని నింపిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్, చేనేత శాఖామాత్యులు సవితమ్మ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పడవల మహేష్, నియోజవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కారంపూడి అంకమ్మరావు, పట్టణ తెలుగు యువత అధ్యక్షులు వంగర హనుమాన్,ఊట్ల శ్రీమన్నారాయణ, పొట్లపొత్తుని లక్ష్మణరావు, శివాలయం ట్రస్ట్ బోర్డు సభ్యులు జంజనం వెంకట సుబ్బారావు,బూదాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




## పదవి విరమణ చేసిన డీఎస్పీకి ఘన సన్మానం

**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్ :** జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం సన్మాన కార్యక్రమం జరగగా జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాస రావు ఐపిఎస్ పూలమాలలు దుశ్శాలువాలతో సత్కరించి, సేవల పట్ల గౌరవాన్ని తెలిపి ఉద్యోగ విరమణ పొందిన డీఎస్పీ సేవలను ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గతంలో ఉన్న నక్సలిజం రవాణా సౌకర్యాల కొరత ఇతర సవాళ్ల మధ్య ఎంతో నిబద్ధతతో విధులు నిర్వహించారని తెలిపారు. ఈ సేవల వెనుక కుటుంబ సభ్యుల త్యాగం, సహకారం ఎంతో ఉంది అని అభినందించారు.మీరు అందించిన సేవలు భావితరాలకు ఆదర్శంగా నిలుస్తాయి దేవుడు మీకు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని, మీ శేష జీవితం సుఖసంతోషాలతో గడపాలని కోరుకుంటున్నాను" అని ఎస్పీ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు అడ్మిన్ ఎస్పీ సంతోష్ అడిషనల్ ఎస్పీ సత్తి రాజు డి.ఎస్.పి మహాత్మా గాంధీ రెడ్డి మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి వెంకట రమణ ఇతర పోలీసు అధికారులు మరియు పల్నాడు జిల్లాపోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మాణిక్యాల రావు పోలీసు సిబ్బంది హాజరు అయినారు.....

## ప్రతి విద్యార్థి ఒక ప్రాణరక్షకుడు కావాలి

### ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపు

**గుంటూరు, మేజర్ న్యూస్:** ప్రతి విద్యార్థి ఒక ప్రాణరక్షకుడుగా తయారు అవ్వాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. శుక్రవారం చంద్రమౌళి నగర్ మెయిన్ క్యాంపస్ నందు విద్యార్థులకు సిపీఆర్ గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ.... మారిన జీవనశైలిలో కార్డియాక్ అరెస్ట్ ఏ వయసులోనైనా రావచ్చు, ప్రాథమిక ప్రథమచికిత్స తెలిసి ఉండటం తప్పనిసరి అని, ప్రతి విద్యార్థి CPR నేర్చుకోవాలని , ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకూడదన్నారు. ఉత్సాహంగా చదువు మాత్రమే కాకుండా, ఆరోగ్యంపై కూడా దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి సూచించారు.ఈ అవగాహన సదస్సులో నన్ను భాగస్వామ్యం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ, రానున్న రోజుల్లో మేము ఏర్పాటు చేసే మెడికల్ క్యాంప్ లలో, ముందుగా ఈ సిపిఆర్ మీద అవగాహన కల్పిస్తామని, ఇంత మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన భాష్యం రామకృష్ణకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి అభినందనలు తెలిపారు.

# సంక్షేమ పథకాలు జగన్ వల్లే సాధ్యం



**పెదనందిపాడు : మేజర్ న్యూస్ :** అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందరికి అందుతాయని అర్హత ఉంటే చాలు వారికి పథకాలు వచ్చేవని వైసీపీ మండల కన్వీనర్ షేక్ ఖాసీం పీరా అన్నారు. శుక్రవారం సాయంత్రం మండల పరిధిలోని కొప్పర్రు, వరగాని గ్రామాల్లో బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న ఖాసీం పీరా మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీలు అంటూ ఎన్నికల్లో చెప్పి గెలిచిన తర్వాత వాటిని విస్మరించారని, ప్రజలను పక్క దోవ పట్టిస్తూ హామీలు అమలు చేయడం లేదని చెప్పారు. మనకు అన్ని పథకాలు అందాలంటే జగన్ మరలా అధికారం లోకి రావాలని చెప్పారు. బాబు మోసాల గురుంచి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమం లో ఏలూరి శ్రీకాంత్, సాతులూరి సురేష్, చింతా శ్రీను, బొడ్డు బుల్లియ్య, కురేటి భూషయ్య, దిరిశాల రమేష్, జంపని సంజీవరావు, దివ్వి నాగయ్య, కమ్మ సాంబశివరావు, గేరా గణేష్, అల్లడి వెంకటేశ్వర్లు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ పోలీస్ పవర్ లిఫ్టింగ్ కోచింగ్ క్యాంప్ ప్రారంభం



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** నగరంలోని ఫిట్ జోన్ సంధానీ పవర్ లిఫ్టింగ్ అకాడమీలో ఏపీ పోలీస్ పవర్ లిఫ్టింగ్ (మెన్, ఉమెన్) కోచింగ్ క్యాంపును ప్రారంభించినట్లు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సెక్రటరీ షేక్ సంధానీ తెలిపారు. ఏపీ పోలీస్ స్పోర్ట్స్ అధికారి అభిరామ్ రెడ్డి కోచింగ్ క్యాంప్ ను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.... అక్టోబర్ నెలలో జరుగనున్న ఆలిండియా పోలీస్ పవర్ లిఫ్టింగ్ పోటీలను ఆంధ్రప్రదేశ్ పోలీస్ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లాలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కోచింగ్ క్యాంపు పాల్గొంటున్న పవర్ లిఫ్టింగ్ క్రీడాకారులు ఆలిండియా పోలీస్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ అధ్యక్షులు కొమ్మాకుల విజయభాస్కరరావు మాట్లాడుతూ ఏపీ పోలీస్ పవర్ లిఫ్టింగ్ టీం కోచింగ్ క్యాంప్ గుంటూరు జిల్లా మంగళగిరిలో సంధానీ పవర్ లిఫ్టింగ్ అకాడమీ ఫిట్ జోన్ లో నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కోచింగ్ క్యాంపులో పాల్గొంటున్న పవర్ లిఫ్టర్లు అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ కోచ్ సంధానీ శిక్షణలో త్వరలో జరగబోయే ఆలిండియా పోలీస్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో మంచి ఫలితాలు సాధించి పతకాలు కైవసం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ కోశాధికారి జి. వెంకటేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ విజయ భాస్కర్ ,గుంటూరు జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ సభ్యులు కాసుల ఉదయ్ కిరణ్, పవర్ లిఫ్టింగ్ పోలీస్ టీం క్రీడాకారులు నాగేశ్వరరావు, మస్తాన్ వలి, శ్రీనాధ్, శ్రీనివాస్, ధనలక్ష్మి, చైతన్య, సృజన కుమారి తదితరులు పాల్గొన్నారు.

# కెఎల్‌యూలో మహిళల హక్కులపై అవగాహన సదస్సు

**మంగళగిరి, మేజర్ న్యూస్ :**



భారతదేశంలో మహిళల హక్కులను బలోపేతం చేయడం దేశ పురోగతి సాధించవచ్చునని కెఎల్ యూ న్యాయ కళాశాల అధ్యాపకురాలు డాక్టర్ మెగా ఊజా అన్నారు. మహిళా సాదికారతకు ఎదురవుతున్న సవాళ్లను అధిగమించి ముందుకు సాగే మార్గాన్ని అన్వేషించడానికి అందరూ ముందుకు రావాలని ఆమె కోరారు. కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలోని రోజ్ హాలులో శుక్రవారం నిర్వహించిన ఈ అవగాహనా సదస్సుకు ఆమె ముఖ్య వక్తగా హాజరై ప్రసంగించారు. భారతదేశంలో మహిళల హక్కులు విధాన సంస్కరణలు, అట్టడుగు స్థాయి క్రియాశీలత, న్యాయపరమైన జోక్యం వంటి పలు అంశాల గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ ప్రో వైస్ చాన్సలర్ డాక్టర్ కె. రాజశేఖరరావు, డాక్టర్ ఎవిఎస్. ప్రసాద్, డాక్టర్ ఎన్. వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె. సుబ్బారావు, విద్యార్ధి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ కెఆర్. ఎస్. ప్రసాద్, ఉమెన్ డెవలెఫ్ మెంట్ సెల్ కన్వీనర్, అసోసియేట్ డీన్ డాక్టర్ కె. రూత్ రమ్య, పూర్వ విద్యార్థుల విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కె. సోని, కెఎల్ న్యాయకళాశాల విభాగాధిపతి డాక్టర్ పి. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖలో సిబ్బంది కొరతను అధిగమించేందుకే నియామక ప్రక్రియ

## – రాష్ట్ర హోంశాఖా మంత్రి అనిత



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** పోలీస్ శాఖలో సిబ్బంది కొరతను అధిగమించేందుకే నియామక ప్రక్రియ చేపట్టినట్లు రాష్ట్ర హోంశాఖా మంత్రి వంగలపూడి అనిత అన్నారు. మంగళగిరిలోని డీజీపీ కార్యాలయంలో శుక్రవారం ఆమె డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ చైర్మన్ ఆర్ కె మీనా, అడిషనల్ డీజీపీ ఎన్. మధుసూదన రెడ్డి తో కలిసి ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖలో కానిస్టేబుల్ భర్తీకి సంబంధించిన తుది ఫలితాలను విడుదల చేశారు. 3580 సివిల్ పోలీస్ కానిస్టేబుల్స్, 2520 ఏపీఎస్పీ కానిస్టేబుల్స్ నియామకాలపై నిర్వహించిన పరీక్షల్లో విశాఖపట్టణానికి చెందిన గండి నానాజీ 168 మార్పులతో ప్రథమ స్థానం, విజయనగరానికి చెందిన జి. రమ్య మాధురి 159 మార్కులతో ద్వితీయ స్థానం, రాజమండ్రి కి చెందిన మెరుగు అచ్యుత రావు 144.5 మార్కులతో తృతీయ స్థానం సాధించారని హోం మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడుతూ.... మొత్తం 5,03,486 మంది అభ్యర్థులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోగా 4,59,182 మంది ప్రిలిమినరీ రాత పరీక్షకు హాజరయ్యారన్నారు. వీరిలో 95,208 మంది అభ్యర్థులు శారీరక సామర్థ్య పరీక్షలకు అర్హత సాధించారన్నారు. 13 కేంద్రాల్లో నిర్వహించిన శారీరక సామర్థ్య పరీక్షల్లో 95,208 గాను 38,914 మంది అభ్యర్థులు తుది రాత పరీక్షకు క్వాలిఫై అయ్యారన్నారు. గతనెల 10వ తేదీన విడుదలైన తుది రాత పరీక్షా ఫలితాల్లో 33,921 మంది అభ్యర్థులు అర్హత సాధించారన్నారు. పోలీస్ స్టేషన్లలో సిబ్బంది కొరతను అధిగమించడానికి ఈ నియమాక ప్రక్రియ ఎంతగానో దోహదం చేస్తుందన్నారు. సెలక్ట్ అయిన 6100 మంది అభ్యర్థులకు సెప్టెంబర్ మొదటివారం నుండి ట్రైనింగ్ మొదలవుతుందని తెలిపారు, పోలీస్ శాఖలో మిగిలిన ఖాళీలను భర్తీ చేయడానికి త్వరలోనే నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు హోం మంత్రి అనిత వెల్లడించారు. 3580 సివిల్ పోలీస్ కానిస్టేబుల్ పోస్టులకు జరిగిన నియామక ప్రక్రియలో 1,063 మంది మహిళలు కానిస్టేబుల్ పోస్టులకు ఎంపికయ్యారని తెలిపారు.

ఎంపికైన అభ్యర్థుల జాబితా www.slprb.ap.gov.in వెబ్ సైట్ అందుబాటులో ఉంటుందని, వివిధ క్యాటగిరీలకు సంబంధించిన కటాఫ్ మార్కులు కూడా వెబ్ సైట్ లో అందుబాటులో ఉన్నాయని హోం మంత్రి తెలిపారు. అభ్యర్థులు మరింత సమాచారం కోసం 94414 50639 లేదా 91002 03323 నంబర్లను సంప్రదించ వలసిందిగా కోరారు. mail-slprb@ap.gov.in కు మెయిల్ చేయవలసిందిగా కోరారు.

**డీజీపీ హరీష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ...**

పోలీస్ నియామక ప్రక్రియలో భాగంగా తుది రాత పరీక్షలో విజయం సాధించి కానిస్టేబుల్ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో అన్ని పోలీస్ స్టేషన్లలో సి.సి. టీవీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పోలీసు అకాడమీ "అప్పా" కోసం ఏలూరు జిల్లా, ఆగిరిపల్లి మండలంలో 95 ఎకరాల భూమి సేకరించడం జరిగిందనీ, ల్యాండ్ సర్వే పూర్తి కాగానే నిర్మాణం మొదలు పెడతామన్నారు. గ్రే హౌండ్స్ కి కూడా ప్రభుత్వం భూమి కేటాయించిందని డీజీపీ తెలిపారు.

# జగన్ ఆలోచనలు ప్రజాభిప్రాయానికి విరుద్ధంగా ఉన్నాయి : ప్రత్తిపాటి



**చిలకలూరిపేట, మేజర్‌న్యూస్ :** ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఉన్నతాశయాలు, ఆలోచనలకు తగినట్టుగా చంద్రఉబాబు నాయకత్వంలోని కూటమిప్రభుత్వమే సుదీర్ఘకాలం అధికారంలో ఉంటుందని, అప్పుడే పేదల ఆర్థిక ఉన్నతితోపాటు, రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. పేదల సేవలో భాగంగా పట్టణంలోని 6, 13 వార్డులతో పాటు, గోవిందాపురం, కమ్మవారిపాలెం గ్రామాల్లో శుక్రవారం ప్రత్తిపాటి ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి పేదలతో మాట్లాడి, వారికి పింఛన్లు ఇచ్చిన అనంతరం 6వ వార్డులో విలేకరులతో మాట్లాడారు. దేశంలోనే గొప్ప సంక్షేమ ప్రభుత్వంగా కూటమిప్రభుత్వం పేరు గడించిందని ప్రత్తిపాటి చెప్పారు. వివిధ కేటగిరీల్లో కేవలం సామాజిక పింఛన్ల కింద కూటమిప్రభుత్వం ఏటా రూ. 34 వేల కోట్లు లబ్ధిదారులకు అందిస్తోందన్నారు. రూ. 4వేలు, రూ. 6వేలు, రూ. 10వేలు, రూ. 15వేల చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 64లక్షల కుటుంబాలకు పింఛన్ల పంపిణీ జరుగుతోందన్నారు. చిలకలూరిపేట పట్టణంలోనే రూ. 4కోట్లు, రూరల్ ప్రాంతాలు కలిపి సుమారు రూ. 10కోట్లవరకు ప్రతినెలా పింఛన్లు అందిస్తున్నామన్నారు. జగన్ హయాంలో భర్తలను పోగోట్టుకున్న భార్యలకు ఆనాడు ప్రభుత్వం ఎలాంటి సాయం చేయలేదన్న ప్రత్తిపాటి, అప్పటినుంచి ఇప్పటివరకు రాష్ట్రంలో పింఛన్లకు అర్హులైన 1,09,000 మంది వితంతువులకు కూటమిప్రభుత్వం పింఛన్లు మంజూరు చేసిందన్నారు. పింఛన్లవల్ల లక్షల కుటుంబాలు సంతోషంగా ముందుకు సాగుతున్నాయన్నారు. ప్రజల ఆలోచనలు, అభిప్రాయాలకు విరుద్ధంగా జగన్ వ్యవహరిస్తున్నారన్న ప్రత్తిపాటి, పరామర్శల ముసుగులో జగన్ కావాలనే శవరాజకీయాలు చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు సంక్షేమపథంతో వైసీపికి దిక్కుతోచకే రాష్ట్రంలో కుట్రలు, కుతంత్రాలకు ప్రణాళికలు రచిస్తోందన్నారు. జగన్ ఆలోచనలు.. ప్రవర్తనను భరించిన ప్రజలు విసిగి వేసారిపోయారన్న ప్రత్తిపాటి, వారి ఆలోచనలకు భిన్నంగా వ్యవహరిస్తున్న ఆయన వైఖరిని వారు అంగీకరించడం లేదన్నారు. విద్వేషం, విధ్వంసం.. విచ్చలవిడిదోపిడీయే లక్ష్యంగా సాగించిన జగన్ అరాచక పాలనను మరలా అంగీకరించడానికి ప్రజలు సిద్ధంగా లేరని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయ కర్త నెల్లూరి సదాశివరావు, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మార్కెట్ యార్డ్ చైర్మన్ టీడీపీ కరీముల్లా, వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు , పట్టణ అధ్యక్షులు సమద్ ఖాన్, రూరల్ మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమలా రవి, గౌడ్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, మున్సిపల్ కౌన్సిలర్లు, క్లస్టర్, యూనిట్ , గ్రామ, వార్డు ప్రెసిడెంట్ సెక్రటరీలు, టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులున్నారు.

# జె ఎన్ టి యు కళాశాల లో నిర్మాణ పురోగతి



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు చొరవ తీసుకుని త్వరితగతిన పూర్తిచేసేలా ఆదేశాలు ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుని గురువారం కలిసి విన్నవించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఆయన జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబుతో కలిసి జె. ఎన్. టి కళాశాలను సందర్శించారు. నరసరావుపేట మండలం పెద్దకాకానిలో ఉన్న జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ కాకినాడ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ నరసరావుపేట భవనాల నిర్మాణ పురోగతిని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మరియు పల్నాడు జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు శుక్రవారం సంయుక్తంగా పరిశీలించారు. ఈ సందర్శనలో కళాశాల వైస్–చాన్సలర్ ప్రిన్సిపాల్, మరియు సిబ్బందితో మౌలిక సదుపాయాల అభివృద్ధి, హాస్టల్ భవనాల నిర్మాణం మరియు విద్యార్థుల సౌకర్యాలపై విస్తృత చర్చ జరిగింది. ఎమ్మెల్యే చర్చలు మరియు ముఖ్యమంత్రి ఆదేశాలుగురువారం జులై 31, 2025 నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అ–రవింద బాబు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని సంప్రదించి జేఎన్టీయూకే యు సెంట్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని, మరియు హాస్టల్ భవనాల నిర్మాణానికి సంబంధించిన నిధులను విడుదల చేయాలని విన్నవించారు. ఈ విజ్ఞప్తికి స్పందించిన ముఖ్యమంత్రి, నిర్మాణ పనులను వేగవంతం చేయడానికి అవసరమైన నిధులు మరియు సహకారాన్ని అందించాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు శుక్రవారం ఎమ్మెల్యేతో కలిసి కళాశాలను సందర్శించి, ప్రస్తుత నిర్మాణ స్థితిని సమీక్షించారు. నిర్మాణ పురోగతి – గణాంకాలు నరసరావుపేట క్యాంపస్ 85.94 ఎకరాల విస్తీర్ణంలో కాకిని గ్రామంలో కొటప్ప కొండ సమీపంలో నిర్మితమవుతోంది. 2016లో స్థాపించబడిన ఈ కళాశాలలో సివిల్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, మెకానికల్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, మరియు కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగాలతో బీటెక్ కోర్సులు అందించబడుతున్నాయి.

అకడమిక్ బ్లాక్ నిర్మాణం సుమారు 90% పూర్తయినట్లు అంచనా. క్లాస్‌రూములు, ల్యాబ్‌లు, లైబ్రరీ, మరియు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసులు ఇప్పటికే ఉపయోగంలో ఉన్నాయి, కానీ కొన్ని ఫినిషింగ్ పనులు మిగిలి ఉన్నాయి. బాయ్స్ హాస్టల్ నిర్మాణం సుమారు 90% పూర్తయినట్లు సమాచారం. విద్యార్థులు ప్రస్తుతం హాస్టల్‌లో ఉంటున్నారు, కానీ అదనపు సౌకర్యాలు వంటశాల, రీడింగ్ రూమ్‌లు పూర్తి కావాల్సి ఉంది. గర్ల్స్ హాస్టల్ నిర్మాణం సుమారు 90% పూర్తయింది. కొన్ని బ్లాక్‌లు ఉపయోగంలో ఉన్నప్పటికీ, అదనపు గదులు మరియు సౌకర్యాల నిర్మాణం కొనసాగుతోంది. ప్రొఫెసర్స్ క్వార్టర్స్ మరియు ప్రిన్సిపాల్ క్వార్టర్ భవనాల నిర్మాణం సుమారు 60–70% పూర్తయినట్లు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ తెలిపారు. ప్రస్తుతం ఈ సౌకర్యాలు పాక్షికంగా ఉపయోగంలో ఉన్నాయి, కానీ పూర్తిస్థాయి నిర్మాణం ఇంకా కొనసాగుతోంది. క్యాంపస్‌లో రోడ్ల నిర్మాణం 95% పూర్తయింది. విశాలమైన రోడ్లు అకడమిక్ బ్లాక్‌లు, హాస్టల్‌లు, మరియు ఇతర సౌకర్యాలను అనుసంధానిస్తున్నాయి. మౌలిక సదుపాయాలలో వై–ఫై, ఆర్వో వాటర్ సిస్టమ్, స్పోర్ట్స్ గ్రౌండ్, మరియు క్యాంటీన్ ఉన్నాయి, ఇవి సుమారు 90% పూర్తయినట్లు తెలుస్తోంది. అయితే, హెల్త్ సెంటర్ మరియు అదనపు స్పోర్ట్స్ సౌకర్యాల నిర్మాణం ఇంకా కొనసాగుతోంది. సమీక్షలో ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు మాట్లాడుతూ కళాశాలలో కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికుల నియమించాల్సి ఉందని అన్నారు. వర్షపు నీళ్ళు నిలబడకుండా వెంటనే చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఎన్టీ కళాశాల సిబ్బంది, ఆర్డీవో కూటమి నాయకులు పాల్గొన్నారు.